RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 01, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, ఆదివారం - 06 - ఏప్రిల్ - 2025 , వెల రూ.5/-



## తెలంగాణకు వర్ష సూచన... పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్



ద్రోణి ప్రభావంతో తెలంగాణలో కురుస్తున్న వర్షాలు
నెల 7, 8 తేదీల్లో పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయన్న వాతావరణ కేంద్రం
ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరిక

2లో



## మహిళల ఉచిత బస్సు ప్రయాణం లో కీలక మార్పులు..!!

హైదరాబాద్ : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లో కీలక మార్పుల చోటు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ 2023 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తరువాత అమలు ప్రక్రియ ప్రారంభించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకానికి ఆదరణ పెరుగుతోంది. ఇప్పుడు ఏపీ లోనూ ఈ పథకం అమలు దిశగా కసరత్తు జరుగుతోంది. ఇదే సమయంలో పథకం అమలును మరింతగా విస్తరించేలా నిర్ణయాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా మరో కేటగిరీ బస్సుల కు ఈ పథకం అమలు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. రేవంత్ సర్కార్ అమలు చేస్తున్న

# ఏఐ ఫేక్ వీడియోలు కరోనా కంటే ప్రమాదకరం అన్న రేవంత్ రెడ్డి..

## కంచ గచ్చిబౌలి వివాదం.. అవన్నీ ఫేక్ వీడియోలన్న సీఎం రేవంత్

- కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష
- 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ
- ఈ నేపథ్యంలో ఓవైపు ప్రతిపక్షాలు మరోవైపు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు నిరసన వ్యక్తం
- కంచ గచ్చిబౌలి భూముల తప్పుడు ప్రచారం పై ప్రభుత్వం సీరియస్

రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లి కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి వ్యవహారం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రదుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి చెందుతాయంటూ ఇటీవల టీజీఐఐసీ ప్రకటన విడుదల చేయడంతో వివాదం రాజుకుంది. ఈ నేపథ్యంలో ఓవైపు ప్రతిపక్షాలు మరోవైపు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. అయితే తాజాగా ఈ భూవివాదంపై మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ భూవివాదం విషయంలో అసత్య ప్రచారాలపై సీరియస్ అయ్యారు. ఏఐ ఆధారంగా తప్పుడు వీడియోలు వైరల్ చేశారని ఆరోపించారు. నిజాలను మార్చే ఫేక్ వీడియోలు ప్రమాదకరం అని అన్నారు. ఏఐ ఫేక్ వీడియోలు కరోనా కంటే ప్రమాదకరం అన్న రేవంత్ రెడ్డి.. వాస్తవాలు బయటికి రాకముందే అబద్ధాలు వైరల్ చేశారని మండిపడ్డారు. ఫేక్ కంటెంట్‌పై విచారణ జరపాలని కోర్టును కోరుతామని పేర్కొన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.






హైదరాబాద్ :: హైదరాబాద్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, టీజీఐఐసీ మిగతా..2లో

## ఆయుధాలు వీడండి: మావోయిస్టులకు అమిత్ షా పిలుపు



బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరన్న అమిత్ షా

2026 మార్చి నాటికి నక్సల్స్ సమస్య అంతమవుతుందన్న అమిత్ షా

ఆయుధాలు పట్టుకొని గిరిజనుల అభివృద్ధిని ఆపలేరన్న కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ : మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. ఆయన ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంరు. ఈ సందగా మాట్లాడుతూ, బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోయిస్టులు ఆపలేరని అన్నారు. 2026 మార్చి నాటికి నక్సల్ సమస్య అంతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. మిగతా..2లో

## డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయాలు ఒకరకంగా మన దేశానికి మేలు: శ్రీధర్ బాబు



- పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారన్న మంత్రి
- పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడి
- పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటామన్న మంత్రి

హైదరాబాద్ : వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మిగతా..2లో

## లొంగిపోయిన 86 మంది మావోయిస్టులు



మల్టీ జోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో లొంగుబాటు
లొంగిపోయిన వారికి రూ. 25 వేల చెక్కు అందజేత

## కాథలిక్ సంస్థలే ఆర్ఎస్ఎస్ తదుపరి టార్గెట్..

### ఆర్ఎస్ఎస్ మౌత్‌పీస్ “ఆర్గనైజర్”లోని కథనాన్ని ఉటంకిస్తూ రాహుల్ ఈ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: వక్ఫ్ బిల్లుపై వివాదం ఓవైపు కొనసాగుతుండగానే కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్రైస్తవ మతమే ఆర్ఎస్ఎస్ తదుపరి టార్గెట్ అని అన్నారు. కాథలిక్ చర్చిలు దేశంలోనే అత్యధిక భూములు కలిగి ఉన్నాయని ఆర్ఎస్ఎస్ మౌత్‌పీస్ “ఆర్గనైజర్”లోని కథనాన్ని ఉటంకిస్తూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. క్యాథలిక్ సంస్థలు 7 కోట్ల హెక్టార్ల భూములు కలిగి ఉన్నాయని ఆర్ఎస్ఎస్ వెబ్‌సైట్‌లోని ఆర్టికల్ పేర్కొన్నట్టు రాహుల్ తెలిపారు. “వక్ఫ్ బిల్లుతో ముస్లింలపై దాడి జరుగుతుందని చెప్పాను. మిగతా..2లో

## ఆ దమ్ముందా? టీడీపీకి వైవీ సుబ్బారెడ్డి మాస్ సవాల్

అమరావతి : వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్ లో తాము వ్యతిరేకించ లేదంటూ తెలుగు తమ్ముళ్లు.. ఆ పార్టీ నేతలు చేస్తున్న ప్రచారంపై స్పందించారు వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి. తాజాగా ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో ఆసక్తికర పోస్టు పెట్టారు. తాము వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయలేదన్న విషయాన్ని నిరూపించే దమ్ము ఉందా? అని ప్రశ్నించారు. మిగతా..2లో





# తెలంగాణకు వర్ష సూచన... పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

హైదరాబాద్ : ద్రోణి ప్రభావంతో తెలంగాణలో పలు చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈ నెల 7, 8 తేదీల్లో పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈరోజు, రేపు రాష్ట్రంలో పొడి వాతావరణం ఉంటుందని తెలిపింది. ఈ నెల 7న ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఈ నెల 8న ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, సిద్ధిపేట, జనగామ, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూర్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గత 24 గంటల్లో నారాయణపేట, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

# మహిళల ఉచిత బస్సు ప్రయాణం లో కీలక మార్పులు..!!

మొదటి పేజి తరువాయి

మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు స్కీం కు ఆదరణ పెరుగుతోంది. లబ్దిదారుల సంఖ్య గణనీయంగా ఉంది. ఇప్పటి వరకు ఈ పథకంలో భాగంగా మహిళలకు సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులతో పాటు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో అమలు చేస్తున్నారు. ఇప్పుడు మెట్రో ఎలక్ట్రిక్ బస్సుల్లో కూడా ఈ పథకం వర్తించేలా అధికారులు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తాజాగా టీజీఆర్టీసీ కొత్తగా మెట్రో ఎలక్ట్రిక్ బస్సులను అందు బాటులోకి తెచ్చింది. మరో 500 బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం ప్రణా ళికలు సిద్ధం చేసింది.

ఎన్నికలు తప్పవు, డిసైడైన రేవంత్ – ముహూర్తం ఫిక్స్..!!

ఈ మెట్రో ఎలక్ట్రిక్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వర్తింపు పైన ఇప్పటి వరకు స్పష్టత లేదు. కాగా, ఈ విషయంపై టీజీఎస్ఆర్టీసీ అధికారులు క్లారిటీ ఇచ్చారు. మెట్రో ఎలక్ట్రిక్ బస్సులపై మహాలక్ష్మి ఫ్రీ పథకం వర్తిస్తుందని స్టిక్కర్ల ద్వారా ప్రచారం చేస్తున్నారు. మోడ్రన్ లుక్, కంఫర్ట బుల్ సీటింగ్ తో నాన్ ఏసీ ఎలక్ట్రిక్ మెట్రో బస్సులను టీజీఎస్ఆర్టీసీ ప్రజల సౌకర్యార్థం అందు బాటులోకి తెచ్చినట్లు అధికారులు వివరించారు. సాధారణ బస్సుల కంటే ఎలక్ట్రిక్ బస్సులు చాలా సౌకర్యంగా ఉండటంతో వాటిలో మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం కోసం వీటికి ప్రాధాన్యత ఇచ్చే అవకాశం కనిపిస్తోంది.

# ఆయుధాలు వీడండి : మావోయిస్టులకు అమిత్ షా పిలుపు

మొదటి పేజి తరువాయి

బస్తర్‌లో బుల్లెట్ కాల్పులు, బాంబు పేలుళ్ల రోజులు ముగిశాయని ఆయన అన్నారు. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని మావోయిస్టులకు విజ్ఞప్తి చేశారు. మావోయిస్టులు మనలో భాగమేనని, ఏ మావోయిస్టు చనిపోయినా ఎవరిలోనూ సంతోషం ఉండదని అన్నారు. ఆయుధాలను చేతబూని స్థానికుల, గిరిజనుల అభివృద్ధిని అడ్డుకోలేరని అన్నారు. 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్టుల నుంచి విడిపిస్తామని మరోసారి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. బస్తర్ పాండు కార్యక్రమంలో జరిగిన సభలో షా ప్రసంగిస్తూ.. బస్తర్‌లో మావోయిజం అంతమయ్యే దశలో ఉందని, వచ్చే ఏడాది నాటికి భారతదేశంలో "లాల్ ఆతంక్" పట్టు నుంచి విముక్తి చేయడానికి బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పారు. గత మూడు నెలల్లో 521 మంది నక్సల్స్ లొంగిపోయారని, 2024లో మొత్తం 881 మంది నక్సల్స్ లొంగిపోయానని చెప్పారు. లొంగిపోయే వారికి జనజీవన స్రవంతిలోకి తీసుకుంటామని అమిత్ షా హామీ ఇచ్చారు. అదే విధంగా ఆయుధాలు చేతపట్టిన వారు భద్రత దళాలను ఎదుర్కుంటారని హెచ్చరించారు. బస్తర్ ఇకపై భయానికి చిహ్నం కాదని, భవిష్యత్తుకు చిహ్నమని అన్నారు. గతంలో రాజకీయ నాయకులు ఈ ప్రాంతాన్ని సందర్శించకుండా, అభివృద్ధిని అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. ఇక్కడ నాయకులు ప్రసంగాలు చేయకుండా ఆపేవారు, ముఖ్యమంత్రి వెళ్లవద్దని చెబుతారు, కానీ ఇప్పుడు మేము 50,000 మంది ఆదివాసీ సోదరులు, సోదరీమణులతో రామనవమి, అష్టమిని జరుపుకుంటున్నామని ఆయన చెప్పారు. అమిత్ షా పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉపముఖ్యమంత్రి విజయ్ వర్మ షా కూడా హాజరయ్యారు. క్యాబినెట్ మంత్రులు కేదార్ కశ్యప్, రాం విచార్ నేతమ్, బీజేపీ స్టేట్ ప్రెసిడెంటట్ కిరణ్ సింగ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముందు అమిత్ షా దంతేవాడలోని మా దంతేశ్వరి ఆలయంలో ప్రార్థనలు చేశారు.ం

# డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయాలు ఒకరకంగా మన దేశానికి మేలు: శ్రీధర్ బాబు

మొదటి పేజి తరువాయి

మేలు చేస్తుందని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గ్లోబల్ ఇండియా బిజినెస్ ఫోరం (జీఐబీఎఫ్) ఆధ్వర్యంలో పార్క్ హయత్‌లో నిర్వహించిన "ఇండియా–లాటిన్ అమెరికా, కరేబియన్ కంట్రీస్ బిజినెస్ కాంక్లేవ్" రెండో ఎడిషన్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారని అన్నారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకొని ఎక్కువ పెట్టుబడులు ఆకర్షించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకువచ్చామన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని అన్నారు. జహీరాబాద్ నిమ్జ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆరు అంతర్జాతీయ స్థాయి సంస్థలు ముందుకు వచ్చాయని తెలిపారు. ఇందులో మూడు కొరియా కంపెనీలు ఉన్నట్లు వెల్లడించారు. పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తామన్నారు.

# లొంగిపోయిన 86 మంది మావోయిస్టులు

హైదరాబాద్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసుల ప్రయత్నాలు ఫలించాయి. మల్టీ జోన్–1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన 'ఆపరేషన్ చేయూత' ఫలితాలను ఇస్తోంది. ఈ ఆపరేషన్ నేపథ్యంలో, ఏకంగా 86 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో బీజాపూర్, సుక్మా జిల్లాలకు చెందిన మావోయిస్టులు కూడా ఉన్నారు. లొంగిపోయిన వారిలో 20 మంది మహిళా మావోయిస్టులు, 66 మంది పురుషులు ఉన్నారు. గత నాలుగు నెలల్లో జిల్లా వ్యాప్తంగా 66 మంది మావోయిస్టులను అరెస్టు చేయగా, తాజాగా 86 మంది లొంగిపోయారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు ప్రభుత్వం తరపున ప్రోత్సాహకంగా 25 వేల రూపాయల చెక్కును ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... మావోయిస్టులు అజ్ఞాత జీవితాన్ని విడిచిపెట్టి, సాధారణ జీవితంలోకి రావాలని కోరారు. ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారుజీవితంలోకి రావాలని కోరారు. ప్రభుత్వం అందించే సహాయ . భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, ఇతర పోలీస్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మావోయిస్టుల పేరుతో అమాయక ప్రజలను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై ఇటీవల కాలంలో పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. అంతేకాకుండా, ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి మావోయిస్టుల కార్యకలాపాలు అడ్డుగా ఉన్నాయని గుర్తించి, వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకురావడానికి పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. ఈ ప్రయత్నాల ఫలితంగా గత నాలుగు నెలల్లో భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారు.

# ఆ దమ్ముందా? టీడీపీకి వైవీ సుబ్బారెడ్డి మాస్ సవాల్

మొదటి పేజి తరువాయి



తాను విసురుతున్న సవాలుకు టీడీపీ స్పందించాలన్న వైవీ సుబ్బారెడ్డి.. "వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని మా పార్టీ విప్ జారీ చేసింది" అంటూ తమపై ఆరోపణల్ని చేస్తున్న వారికి దిమ్మ తిరిగే కౌంటర్ ఇచ్చారు. తమపై విమర్శలు చేస్తున్న టీడీపీ.. వక్ఫ్ బిల్లుపై వ్యతిరేకించలేదన్న సుబ్బారెడ్డి.. తాము వ్యతిరేకించామన్న దానికి లోక్ సభ.. రాజ్య సభల్లో రికార్డు అయిన కార్యకలాపాలే సాక్ష్యమని స్పష్టం చేశారు. రాజ్యసభలో వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ తాను చేసిన ప్రసంగమే ప్రత్యక్ష సాక్ష్యమని పేర్కొన్నారు. బిల్లును వైసీపీ వ్యతిరేకించలేదని నిరూపించే దమ్ము టీడీపీకి ఉందా? అని సూటిగా ప్రశ్నించిన వైవీ సుబ్బారెడ్డి.. 'ఈ విషయాన్ని నిరూపించమని సవాలు విసురుతున్నా. ఫేక్ న్యూస్ ల మీద రాజకీయాలు చేసే అలవాటు మీకు ఎలానూ ఉంది' అంటూ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వైవీ సుబ్బారెడ్డి సవాలుకు తెలుగు తమ్ముళ్ల నుంచి కౌంటర్ లేకుండా పోయిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే.. వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా వ్యవహరిస్తున్న నత్వానీ మాత్రం వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా ఓటేశారు. ఆయన ఓటు విషయంలో కాస్తంత కన్ఫ్యూజన్ చోటు చేసుకుంది. దీనికి కారణం.. తొలుత బటన్ ద్వారా ఓటేసినా.. అది నమోదు కాలేదు. దీంతో కాగితం తెప్పించుకొని ఓటు వేశారు. ఈ ఓటు అనుకూలంగా ఉన్నట్లుగా పలువురు ఎంపీలు చెప్పారు. చివరకు బీజేపీ ఎంపీలు సైతం ఆయన బిల్లుకు మద్దతు ఇచ్చినట్లుగా పేర్కొనటం గమనార్హం.

# ఏఐ ఫేక్ వీడియోలు కరోనా కంటేప్రమాదకరం అన్న రేవంత్ రెడ్డి..

మొదటి పేజి తరువాయి



ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కంచె గచ్చిబౌలి లోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్ బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ, ప్రైవేటు బిల్డింగ్ లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మించేటప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లుగా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని అన్నారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యూయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా టండన్ లాంటి వాళ్లందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై మొట్ట మొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ జా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలిగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు. కంచె గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఇదే తీరుగా ఇండో పాక్, ఇండో చైనా సరిహద్దుల్లాంటి వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని చర్చ జరిగింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ ను మించిన మహమ్మారిలాంటివని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కంటెంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కోర్టుకు విజ్ఞప్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏఐ ఫేక్ కంటెంట్ ను పసిగట్టేలా అవసరమైన అధునాతన ఫోరెన్సిక్ హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ టూల్స్ను సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దు, అధికారుల ప్రకటన

అమరావతి :: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దు చేసుకున్నారు. శ్రీరామనవమి సందర్భంగా రేపు భద్రాచలంలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తారు. సీతారాముల కల్యాణం సందర్భంగా నేడు, రేపు పవన్ కల్యాణ్ భద్రాచలంలో పర్యటించాలని భావించారు. ఇందులో భాగంగా శనివారం హైదరాబాద్ లోని తన నివాసం నుంచి బయలుదేరి సాయంత్రం 5 గంటలకు భద్రాచలం చేరుకోవాల్సి ఉంది. రాత్రికి భద్రాచలంలో బస చేసి, రేపు సీతారాముల కల్యాణం సందర్భంగా ఏపీ ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలను సీతారాములకు సమర్పించాలని షెడ్యూల్ ప్రకటించారు.

భక్తులకు ఇబ్బందులు తలెత్తకూడదనే!

ఆదివారం సాయంత్రం 5 గంటలకు భద్రాచలం నుంచి తిరుగుపయనమై రాత్రి 10 గంటలకు హైదరాబాద్ చేరుకోవాలని పవన్ కల్యాణ్ ముందుగా భావించారు. అయితే భద్రాచలం పర్యటనను పవన్ కల్యాణ్ రద్దు చేసుకున్నారు. భద్రాచలం సీతారాముల కల్యాణం వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారు. తన పర్యటనతో భక్తులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందేమోనని భావించిన పవన్ పర్యటనను రద్దు చేసుకున్నట్టు తెలుస్తోంది. పర్యటన రద్దుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వానికి ఇప్పటికే సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. చివరి నిమిషంలో అనివార్య కారణాలతో పవన్ పర్యటన రద్దు అయినట్లు ఇంటెలిజెన్స్ డీజీ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పవన్ కల్యాణ్ పర్యటన రద్దు కావడంతో ఆయన అభిమానులు, జనసైనికులు నిరాశకు గురయ్యారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో రేపు స్వామివారి కల్యాణం ఎంతో రమణీయంగా నిర్వహించనున్నారు. తెలంగాణ ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డి స్వామివారి పట్టువస్త్రాలు, తలంబ్రాలు అందించనున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు భద్రాచలం సీతారాముల కల్యాణ వేడుకలో పాల్గొంటారు.

ఒంటిమిట్టలో శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు

ఏపీ భద్రాద్రి ఒంటిమిట్టలో శ్రీ రామనవమి బ్రహ్మోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇవాళ సాయంత్రం బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తారు. రేపు శ్రీ రామనవమి సందర్భంగా ధ్వజారోహణం ఉంటుంది. ఈ నెల 11న ఒంటిమిట్ట కోదండరాముడి కల్యాణోత్సవం నిర్వహిస్తారు. ఏపీ ప్రభుత్వం తరపున సీఎం చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలకు విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఆలయంలో ప్రత్యేక క్యూలైన్లు, ఎండవేడిని తట్టుకునేలా చలువపందిళ్లు ఏర్పాటుచేశారు. ఆలయ పరిసరాల్లో బారీకేడ్లు ఏర్పాటుచేశారు. ఆలయ గోపురాలు, కల్యాణవేదిక, ఇతర ప్రాంతాల్లో పుష్పాలంకరణలు, రంగురంగుల విద్యుత్ దీపాలు, విద్యుత్ కటౌట్లతో శోభాయమానంగా అలంకరించారు. భక్తుల కోసం అన్నప్రసాద వితరణ కౌంటర్లు తదితర ఏర్పాట్లు చేశారు.

# చంద్రబాబు పాలనను పొగిడి, టీటీడీ ఛైర్మన్ కు కేంద్రమంత్రి బండి సంజయ్ విజ్ఞప్తి!

అమరావతి : టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ లేఖ రాశారు. ఈ లేఖలో ప్రస్తుతం టీటీడీ చేస్తున్న కృషిని కొనియాడుతూనే, కరీంనగర్లో చేపట్టిన టిటిడి ఆలయ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. టిటిడి ఛైర్మన్ బి.ఆర్ నాయుడుకి రాసిన లేఖలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధిని చూడబోతున్నదని పేర్కొన్నారు. బిఆర్ నాయుడు నాయకత్వంలో తిరుమల తిరుపతిలో భక్తులంతా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు పొందడానికి కావలసిన ఏర్పాట్లు చేస్తూ తగిన కృషి జరుగుతుందని బండి సంజయ్ తెలిపారు. ఇప్పటికే చేపట్టిన కొన్ని మంచి చర్యలు భక్తుల నుండి విశేషమైన ప్రశంసలను పొందుతున్నాయి అని పేర్కొన్న బండి సంజయ్ రెండేళ్లుగా పెండింగ్ పడిన కరీంనగర్లో టిటిడి ఆలయ నిర్మాణానికి సహకరించాలని అంటూ లేఖలో పేర్కొన్నారు.

కరీంనగర్ టీటీడీ ఆలయ నిర్మాణంపై బండి సంజయ్

దేశవ్యాప్తంగా ధర్మ ప్రచారంతో పాటు హిందూ దేవాలయాల నిర్మాణ అభివృద్ధికి టీటీడీ చేస్తున్న కృషి నిరుపమానం అని కొనియాడారు. ధూప–దీప నైవేద్యాలకు నోచుకోని అనేక దేవాలయాలను ఆదుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు. ఇదే క్రమంలో కరీంనగర్లో టీటీడీ నిర్మించ తలపెట్టిన ఆలయం పైన దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

భూమిపూజ జరిగినా మొదలుకాని నిర్మాణం

2023లోనే కరీంనగర్ లో టీటీడీ ఆలయ నిర్మాణానికి అనుమతి లభించిందని పేర్కొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ అదే ఏడాది మే 31న కరీంనగర్ లోని 10 ఎకరాల స్థలంలో భూమి పూజ కూడా జరిగిందని గుర్తు చేశారు.నాటి నుండి నేటి వరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. టీటీడీ ఆలయ నిర్మాణం కోసం కరీంనగర్ సహా పొరుగు జిల్లాల ప్రజలు ఎదురు చూస్తున్నారని బండి సంజయ్ పేర్కొన్నారు.

నిరుద్యోగులకు ఎగిరి గంతేసే వార్త.. ఆ ఉద్యోగాలు స్థానికులకే!

టీటీడీ ఆలయ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగించేలా తగిన చర్యలు తీసుకోండని బండి సంజయ్ బిఆర్ నాయుడుకు సూచించారు. అద్భుతమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయాన్ని నిర్మించడానికి సహకరించాల్సిందిగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాని బండి సంజయ్ అన్నారు. ఈ నిర్మాణ పనులు కొనసాగించేలా తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నానన్నారు.

# ఇప్పుడు దేశంలో జనాభా పెరగడం చాలా అవసరం

అమరావతి : ఉమ్మడి కృష్ణా జిల్లా నందిగామ నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. బాబూ జగ్జీవన్ రామ్ జయంత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. అప్పట్లో పరిస్థితుల దృష్ట్యా కుటుంబ నియంత్రణ పాటించమన్నామని, ఇప్పటి పరిస్థితుల నేపథ్యంలో దేశంలో జనాభా పెరగాల్సి అవసరం చాలా ఉందని అన్నారు. లేకపోతే, రాబోయే రోజుల్లో దేశంలో వృద్ధుల సంఖ్య పెరిగిపోతుందని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పుడు ఇదే సమస్యగా ఉందని తెలిపారు. వృద్ధుల సంఖ్య ఎక్కువగా ఉండే దేశాల్లో ఉత్పాదకత తగ్గిపోతుంటుందని వివరించారు. జనాభా వృద్ధి చెందడం అత్యంత ముఖ్యమైన అంశం అని స్పష్టం చేశారు. దేశంలో రెండో తరం సంస్కరణలకు శ్రీకారం చుట్టామని, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.

గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పు చేసి పోయింది!

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికర పరిస్థితుల్లో ఉంది. గత ప్రభుత్వం ఇష్టానుసారం వ్యవహరించి రూ.10 లక్షల కోట్ల అప్పు చేసి పోయింది. నాయకుడు విధ్వంసం సృష్టిస్తే రాష్ట్రం సర్వనాశనం అయిపోయింది. నాయకుడు దూరదృష్టితో ఆలోచిస్తేనే సమాజం బాగుంటుంది. అప్పట్లో నేను ఐటీ రంగాన్ని ప్రోత్సహించాను. ఇప్పుడు తెలుగువారు ప్రపంచంలోని ప్రతీ దేశంలో సత్తా చాటుతున్నారు. మట్టిలో మాణిక్యాల్లాంటివారు మన పిల్లలు. బాగా చదివిస్తే ప్రపంచాన్ని ఏలుతారు. ఇప్పుడు ఏపీలో సంపద సృష్టించే ప్రయత్నం చేస్తున్నాం. సంపదను సృష్టించి అందరికీ పంచుతాం. అట్టడుగున ఉన్న 25 శాతం మంది పేదల కోసమే పీ4 తీసుకువచ్చాం... అని చంద్రబాబు వివరించారు.

# కాథలిక్ సంస్థలే ఆర్ఎస్ఎస్ తదుపరి టార్గెట్..

మొదటి పేజి తరువాయి



ఇప్పుడది భవిష్యత్తులో ఇతర మతాలను టార్గెట్ చేయడానికి మార్గం సుగమం చేస్తోంది. క్రిస్టియన్లను ఆర్ఎస్ఎస్ టార్గెట్ చేయడానికి ఎంతో సమయం పట్టకపోవచ్చు. అలాంటి దాడుల నుంచి మన ప్రజలను కాపాడుకోవాలంటే రాజ్యాంగం ఒక్కటే మార్గం. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి సమష్టి బాధ్యత" అని రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఆర్గనైజర్ ఆర్టికల్ ఆధారంగా వచ్చిన ఒక వార్తా కథనాన్ని తన ట్వీట్‌కు రాహుల్ జతచేశారు. వక్ఫ్ సవరణ బిల్లుపై పార్లమెంటులో చర్చ సందర్భంగా పలువులు బీజేపీ నేతలు ఈ బిల్లుకు క్రైస్తవ సంఘాలు, కేరళ కేథలిక్ బిషప్ కౌన్సిల్ మద్దతు తెలిపినట్టు చెప్పారు. దేశంలో వక్ఫ్‌కు 39 లక్షల ఎకరాలు ఉన్నట్టు ఒక అంచనాగా ఉందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. ముస్లి ంలకు సొతమైన భూములను ఊడలాక్కునేందుకే ఈ బిల్లును అధికార పక్షం ప్రవేశపెట్టినట్టు విపక్షాలు చర్చ సందర్భంగా ఆరోపించాయి. అయితే, ఈ వాదనను అధికార పక్షం తోసిపుచ్చింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచేందుకు మాత్రమే సవరణ బిల్లు తెచ్చామని తెలిపింది. వక్ఫ్ సవరణ బిల్లు–2025ని పార్ల మెంట్ ఆమోదించింది. అయితే, ఆమోదం పొందినప్పటికీ దీనిపై రచ్చ ఆగడం లేదు. కాంగ్రెస్, ఇతర ఇండీ కూటమి పార్టీల నేతలు వక్ఫ్ బిల్లును ఛాలెంజ్ చేస్తూ సుప్రీం కోర్టుని ఆశ్రయించారు. ఈ వివాదాల నేపథ్యంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. వక్ఫ్ తర్వాత ఆర్ఎస్ఎస్ కాథలిక్ చర్చిలను, క్రైస్తవ సమాజాన్ని టార్గెట్ చేయబోతోందని హెచ్చరించారు. ఆర్ఎస్ఎస్ వెబ్‌సైట్ వ్యాసంలో భారతదేశంలో కాథలిక్ సంస్థలకు 7 కోట్ల హెక్టార్ల భూమి ఉందని, అవి అతిపెద్ద ప్రభుత్వేతర భూ యజమానులుగా ఉన్నాయని పేర్కొందని రాహుల్ గాంధీ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. వక్ఫ్ బిల్లు ఇప్పుడు ముస్లింలపై దాడి చేస్తుందని నేను చెప్పాను. కానీ భవి ష్యత్తు లో ఇతర వర్గాలను లక్ష్యంగా చేసుకోవడానికి ఇది ఒక ఉదాహరణ. ఆర్ఎస్ఎస్ క్రైస్తవుల వైపు దృష్టి మరల్చడానికి ఎక్కువ సమయం పట్టలేదు. ఇటువంటి దాడుల నుంచి ప్రజల్ని రక్షించే ఏకైక కవచం రాజ్యాంగం, దానిని రక్షించడం అందరి విధి" అని ట్వీట్ చేశారు.వక్ఫ్ బిల్లు ఆమోదం సమయంలో కాంగ్రెస్, రాహుల్ గాంధీ బీజేపీ, ఆర్ ఎస్ఎస్ తర్వాతి టార్గెట్ క్రైస్తువులే అని చెప్పారు. ఆర్ఎస్ఎస్ వ్యాసంలో భారతదేశంలో కాథలిక్ సమాజం చేతిలో 7 కోట్ల ఎకరాలు ఉన్నాయని స్పష్టంగా పేర్కొందని, తదు పరి వారి టార్గెట్ కాథలిక్ కమ్యూనిటీనే అని కాంగ్రెస్ నేత రమేశ్ చెన్నితల ఆరోపించారు. "భారతదేశంలో ఎవరికి ఎక్కువ భూమి ఉంది..? కాథలిక్ చర్చి వర్సెస్ వక్ఫ్ బోర్డు చర్చ" అనే టైటిల్‌తో కూడిన వ్యాసంలో, కాథలిక్ సంస్థల కింద ఉన్న భూమిలో ఎక్కువ భాగాన్ని బ్రిటిష్ పాలనలో 1927 ఇండియన్ చర్చి చట్టం ద్వారా స్వాధీనం చేసుకుందని ఆరోపించింది. వలసవాద కాలంలో లీజుకు తీసుకున్న భూమిని ఇకపై చర్చి ఆస్తిగా గుర్తించబోమని పేర్కొన్న 1965 ప్రభుత్వం ఉత్తర్వులను ఉదహరించింది. అంతకుముందు వక్ఫ్ బిల్లు ముస్లిం హక్కుల్ని కాలరాస్తుందని కాంగ్రెస్ ఆరోపించింది. ఇదిలా ఉంటే, కేరళ కాథలిక్ బిషప్స్ కౌన్సిల్ వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలియజేయడం గమనార్హం.

# కొందరు గుర్తింపు, గౌరవం కావాలనుకుంటారు...




అమరావతి : సమాజానికి ఏదైనా మంచి చేసినప్పుడు తృప్తి కలుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుర్తింపు, గౌరవం కావాలని కొందరు అనుకుంటుంటారు... డబ్బుతో ఎప్పుడూ గౌరవం రాదు... సమాజానికి మంచిపని చేస్తేనే గౌరవం, గుర్తింపు లభిస్తుంది... అని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం ముప్పాళ్లలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం ముగిసిన అనంతరం చంద్రబాబు మార్గదర్శి–బంగారు కుటుంబం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ గ్రామంలో 41 పేద కుటుంబాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. 41 పేద కుటుంబాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ప్రజా వేదిక సభలో బంగారు కుటుంబ సభ్యుల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్గదర్శి గోగినేని రవిచంద్రను సన్మానించారు. అనంతరం సీఎం మాట్లాడారు.

ప్రపంచంలోనే అద్భుత కార్యక్రమం పీ4

'మార్గదర్శి–బంగారు కటుంబం' ఒక చరిత్రాత్మక కార్యక్రమం. ఇటువంటిది ప్రపంచంలో ఎక్కడా లేదు. ప్రభుత్వాలు సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడంతో పాటు ఆర్థిక సంస్కరణలు కూడా తీసుకొచ్చాయి. పేదరికం వెంట తెచ్చుకుంటే వచ్చేది కాదు. కొందరు తరతరాలు పేదరికంలోనే ఉంటూ ఇబ్బందులు పడుతున్నారు. పీ4 ద్వారా పేదలకు సహకారం అందుతుంది. భారతరాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్‌కు ఆ రోజుల్లో బరోడా మహారాజు ఆర్థిక సహకారం అందించారు. లండన్ వెళ్లి చదువుకోవడానికి చేయూతనిచ్చారు. దేశం మెచ్చుకునే మేధావిగా అంబేద్కర్ తయారయ్యారు. అబ్దుల్ కలాం లాంటి గొప్ప వ్యక్తి వెనక కూడా అయ్యంగార్ ఉన్నారు. కలాంను అయ్యంగార్ శిష్యుడిగా దగ్గరకు తీసుకుని గణితం, సైన్స్ నేర్పించి శాస్త్రవేత్త అవ్వడానికి సాయపడ్డారు. వివేకానందను రామకృష్ణ పరమహంస తీర్చిదిద్దారు... అని సీఎం వివరించారు.

పేద పిల్లలు పైకి ఎదగాలి

స్వాతంత్ర్య సమరయోధులు గాంధీ అయినా, ఎన్టీఆర్, మోదీ, నేను చిన్న కుటుంబాల్లోనే పుట్టాం. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని అంచలంచెలుగా ఎదిగాం. మీ పిల్లలు కూడా ఇదే విధంగా పైకి రావాలి. అందుకే ఈ పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. పేద కుటుంబాలను పేదరికం నుంచి పైకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ పీ4 తెచ్చాం. ఈ గ్రామంలో గుర్తించిన 41 బంగారు కుటుంబాలతో పాటు ఎవరైనా బంగారు కటుంబంలో చేరే వారికి అవకాశం కల్పిస్తాం. బాగా చేసిన మార్గాదర్శులను గౌరవించి, సన్మానిస్తాం... అని సీఎం చంద్రబాబు అన్నారు.

మార్గదర్శులు మాట్లాడుతూ...

తోటకూరి శ్రీనివాసరావు, గ్రీన్ వే గ్రూప్ ఆఫ్ కంపెనీ

పరిటాలలో మేము బ్రిక్స్ ఫ్యాక్టరీ పెట్టాం. జన్మభూమి కార్యక్రమం రూపంలో పీ4 వచ్చింది. మేం ఒక కుటుంబాన్ని దత్తత తీసుకున్నాం. ప్రతిరోజూ ఇద్దరు ముగ్గురితో మాట్లాడి నాలుగైదు కటుంబాలు దత్తత తీసుకునేలా చేస్తాం. మాకు దాదాపు 500 కన్సల్టెన్సీలతో సంబంధాలు ఉన్నాయి. డిజిటల్ మార్కెట్‌లో ఈ పీ4 ప్రమోట్ చేస్తాం. ఒక 1000 కుటుంబాలు బంగారు కుటుంబంలో ఎంపికయ్యేందుకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తాను.

జయేష్ కుమార్ షా, ట్విల్స్ క్లాతింగ్ ఇండియా డైరెక్టర్

మేం ఈ నేలపై పుట్టి పెరిగాం. మాకు ఈ జన్మభూమి చాలా ఇచ్చింది. వచ్చిన అవకాశాలతో వ్యాపారం చేసి పైకి ఎదిగాం. మాకు ఎంతో ఇచ్చిన ఈ సమాజానికి తిరిగి ఇచ్చే బాధ్యత ఉంది. ఈ పీ4 గురించి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ చెప్పినప్పుడు చాలా సంతోషాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చింది. నాకు ఏ బాధ్యత అప్పగించినా తప్పకుండా ముందుకు తీసుకెళ్తాను.

మధుసూధన్ రావు, కేసీపీ ఇండియా షుగర్ ఫ్యాక్టరీ ప్రతినిధి

ఈ పీ4 వినూత్న కార్యక్రమం. దేశంలోనే ఇది మొట్టమొదటి కార్యక్రమం. పేదరిక నిర్మూలన కోసం మీరు వేసిన అడుగులో మేం అడుగుల వేస్తాం. ముక్త్యాల గ్రామాన్ని మేం దత్తత తీసుకున్నాం. గ్రామంలో 800 మందికి హెల్త్ కార్డులు అందించాం. ముప్పాలలో వేల్పుల మణెమ్మ కుటుంబాన్ని దత్తత తీసుకుంటాం. ఆ కుటుంబంలోని విద్యార్థులకు విద్యకు అవసరమైన సాయాన్ని అందిస్తాం.

వల్లభనేని రామకృష్ణ, అంబా కోచ్ బిల్డర్స్

మీ స్ఫూర్తితో మేం ఒక కుటుంబాన్ని దత్తత తీసుకుంటాం. విద్య, వైద్యానికి సంబంధి కుటుంబ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తాం.

## పామూరు మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన

### కనిగిరి మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ దర్శి రాము




నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గం మరియు పామూరు మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి మాజీ ఏఎంసి వైస్ చైర్మన్, దర్శి జువెలరీస్ అధినేత దర్శి రాము. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ పురాణాల ప్రకారం శ్రీరాముడు శ్రీరామ నవమి రోజు అయోధ్యలో జన్మించినట్లు భక్తులు విశ్వసిస్తారు అని అన్నారు. దుష్ట శిక్షణ ,శిష్ట రక్షణ, తండ్రి మాట జవదాటకపోవడం, అన్నదమ్ములను గొప్పగా చూడడం, ఏకపత్నీవతుడుగా మహోన్నతమైన లక్షణాలను కలిగి భరత భూమిని పాలించిన శ్రీరామచంద్రుని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన అన్నారు. నేడు ప్రతి గ్రామంలో సీతారాముల కళ్యాణం వైభవంగా జరుగునని, ఆ స్వామి వారి కరుణాకటాక్షాల మనందరిపై ఉండాలని భగవంతుని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు

## కనిగిరి నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ దంపతులు



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గం మరియు పామూరు మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి ట్రబుల్ షూటర్, కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ రమాదేవి శ్రీనివాసులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ పురాణాల ప్రకారం శ్రీరాముడు శ్రీరామ నవమి రోజు అయోధ్యలో జన్మించినట్లు భక్తులు విశ్వసిస్తారు అని అన్నారు. దుష్ట శిక్షణ ,శిష్ట రక్షణ, తండ్రి మాట జవదాటకపోవడం, అన్నదమ్ములను గొప్పగా చూడడం, ఏకపత్నీవతుడుగా మహోన్నతమైన లక్షణాలను కలిగి భరత భూమిని పాలించిన శ్రీరామచంద్రుని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వారు అన్నారు. నేడు ప్రతి గ్రామంలో సీతారాముల కళ్యాణం వైభవంగా జరుగునని, ఆ స్వామి వారి కరుణాకటాక్షాల మనందరిపై ఉండాలని భగవంతుని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు

## యారవ రమాదేవి శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలిపిన దర్శి రాము



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు) : కనిగిరి ఏఎంసీ చైర్మన్ గా టిడిపి యువ నాయకులు, ట్రబుల్ షూటర్ యారవ శ్రీనివాసులు సతీమణి యారవ రమాదేవి ని డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనలతో రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా పామూరు పట్టణంలో టిడిపి నాయకులు, యారవ అభిమానులు టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ టిడిపి నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు, కనిగిరి మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్, దర్శి జ్యువెలరీస్ అధినేత దర్శి రాము యారవ శ్రీనివాసులు దంపతులను ఫోన్ ద్వారా అభినందించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది



## కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ రమాదేవి శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలిపిన పిడుగు, వాయినేని



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు) : కనిగిరి ఏఎంసీ చైర్మన్ గా టిడిపి యువ నాయకులు, ట్రబుల్ షూటర్ యారవ శ్రీనివాసులు సతీమణి యారవ రమాదేవి ని డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనలతో రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా పామూరు పట్టణంలో టిడిపి నాయకులు, యారవ అభిమానులు టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ టిడిపి నాయకులు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ లు యారవ శ్రీనివాసులు దంపతులను ఫోన్ ద్వారా అభినందించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది

## కనిగిరి నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): కనిగిరి పామూరు కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, కనిగిరి నియోజకవర్గ అశేష ప్రజానీకానికి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాములవారు వసంత రుతువు చైత్ర శుద్ధ నవమి పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో మధ్యాహ్నం 12 గంటల వేళలో త్రేతా యుగంలో జన్మించారు. ఆ మహనీయుని జన్మ దినమును ప్రజలు పండుగగా జరుపుకుంటారు. శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈరోజునే జరిగిందని, సీతా సమేతంగా అయోధ్యలో శ్రీరాముల వారి పట్టాభిషేకం జరిగింది. బ్రహ్మదేవుడు వాల్మీకి మహర్షికి ఇచ్చిన వరం రామ ఆయనం రామాయణం అంటే రాముని ప్రయాణం. రాముని మార్గమంతా ప్రయాణమంతా ధర్మమయం, చేసినదంతా ధర్మహితం, ప్రజాహితం, జాతి హితం, ధర్మనిష్టని కార్యదీక్షని తను తన జీవితమంతా ఆచరించి చూపిన ధర్మమూర్తి వేదమూర్తి అందుకే రామరాజ్యం అన్నారని దారపనేని పేర్కొన్నారు. చైత్ర శుద్ధ నవమి నాడు భద్రాచలంలో జరిగే సీతారామ కళ్యాణం ఉత్సవం వైభవోపేతంగా జరుపుతారని, భద్రాచలం అయోధ్యను తలపించే విధంగా ఉంటుందని దారపనేని పేర్కొన్నారు.

## డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన గడ్డి కృష్ణారెడ్డి



విస్సన్నపేట : నేటిశుభోదయ(ప్రతినిధి కమలాకర్): ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఏ కొండూరు మండలం కమ్మంపాడు గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బీమాల నాగేశ్వరావు ఆధ్వర్యంలో డా.బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎ,కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డి అనంతరం పార్టీ నాయకులతో కలిసి డా.బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం,వెనుకబడిన వర్గాల కోసం పోరాడిన దార్శనికుడు బాబూ జగ్జీవన్ రామ్ వారి ఆశయాలకు అనుగుణంగా వెనుకబడిన వర్గాలు ఉన్నత స్థానంలో ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పి4 అని విప్లవాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలియచేసారు ఈ కార్యక్రమంలో మండలంలో వివిధ హొదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు,పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



# మంథనిలో మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు

### మహనీయులకు పార్టీలుండవని చాటి చెప్పాం.

### దళితుల ఆకలి తీర్చిన మహనీయుడు జగ్జీవన్ రామ్

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, ఏప్రిల్ -05 ( నేటిశుభోదయ): దేశంలో తెలంగాణా రాష్ట్రంలో మహనీయులకు కులాలు మతాలు పార్టీలు ఉండవనేది నియోజకవర్గంలో 2014లో తాను ఎమ్మెల్యే అయిన తర్వాత చేసి చూపించిన చరిత్ర తనకే దక్కిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. దేశ మాజీ ఉపప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్‌రాం 118 వ జయంతిని పురస్కరించుకుని మంథని పట్టణంలోని జగ్జీవన్‌రాం విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నా దళితుల ఆకలి తీర్చిన మహనీయుడిగా



చూసి విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. డాక్టర్ బీఆర్ఎస్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని వునికి పుచ్చుకుని రాజ్యాంగాన్ని అనుసరించి దళితుల ఆకలి తీర్చాడని ఆయన గుర్తు చేశారు. అలాగే మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నర్సింహారావు విగ్రహాన్ని సైతం ప్రతిష్ఠించామని తెలిపారు. అయితే ఈనాటికి మహనీయుల విగ్రహాలను మంథని ఎమ్మెల్యే అపహస్యం చేస్తున్నాడని, పుట్ట మధు పెట్టించిన విగ్రహాలను



ఎవరూ ముట్టుకోవద్దని, తాకద్దని ఆదేశాలిస్తున్నాడని ఆయన ఆరోపించారు. గత ఏడాది ఎన్నికల సమయంలో ఓట్ల కోసం తాము పెట్టిన విగ్రహం వద్దే టెంట్ వేయించి కాంగ్రెస్ పార్టీలోని దళిత బిడ్డలతో గొడవ పెట్టించాడని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేను నెలలు గడుస్తున్నా నియోజకవర్గంలో ఒక్క మహనీయుడి విగ్రహం ఏర్పాటు చేయకపోగా కనీసం వారి చరిత్రను కూడాచెప్పడం లేదని విమర్శించారు. వందల ఏండ్ల క్రితం మన వర్గాల కోసం ఎవరు ఆలోచన చేసిండ్లని, ఈనాడు మనల్ని మోసం, దగా చేస్తుంది ఎవరని చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. పవిత్రమైన ఓటు తీసుకుని మన కోసం ఒక్క శాతం కూడా ఆలోచన చేయడంలేదన్నారు. కేవలం ఒక పథకం, ఒక అభివృద్ధి పని చేసి వాటిని చూసి బతకమంటున్నారని ఆయన అన్నారు. 1800ఏండ్ల క్రితమే మన చదువుల గురించి ఆలోచన చేసిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని, ప్రతి మనిషికి ఓటు హక్కు ఉండాలని, రాజ్యాంగం ద్వారా మనకు ఓటు హక్కు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన వివరించారు. ఇలాంటి మహనీయుల చరిత్రను తెలుసుకోకపోవడం మూలంగానే నేటి వరకు వంగి వంగి దండాలు పెడుతున్నామని ఆయన ఎద్దేవా చేశారు. అగ్రవర్ణాల్లోని పేదలు అన్నింటికి అర్హత ఉన్నా ఒక్క కుటుంబం చేతిలో అణిచివేతకు గురవుతున్నారని, సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అణిచివేతకు గురతువుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలు, కులాలు, మతాలతో సంబంధం లేదని, మన కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయుల గురించి చర్చ జరుగాలన్నారు. మన ఓట్లతో ఒక్క కుటుంబం బాగుపడుతాందని, 78ఏండ్లుగా మన గురించి ఆలోచన చేయని ఆ కుటుంబం గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మాసం మహనీయుల మాసమని, గత ఏడాది మహనీయుల దీక్ష తీసుకోవడం జరిగిందని, ఈసారి కూడా ఈ నెల 11న మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా అంబేద్కర్ జయంతి వరకు దీక్ష తీసుకోవడం జరుగుతుందని, బహుజనులు డ్రెస్‌కోడ్‌తో దీక్షలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.మహనీయుల చరిత్రను తెలుపాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, ముఖ్యంగా బలహీనవర్గాలపై ఉందన్నారు. తనపై ఎన్ని కుట్రలు చేసినా మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలో చైతన్యం కోసం, ప్రజాస్వామ్యం కాపాడటం కోసం పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్స్,అరెల్లి కుమారు, సమ్మయ్య,నాయకులు తగరం శంకర్ లాల్, ఏగోలపు శంకర్ గౌడ్, రచ్చపల్లి మాజీ సర్పంచ్ కన్నవేనా శ్రీనివాస్,అయిలి సత్యనారాయణ, జంజర్ల శకర్,తదితరులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

## దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 05, (నేటి శుభోదయ),:స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదా యకమని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కొనియాడారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రావ్ చిత్రమటానికి పూలమాలవేసి కలెక్టర్ నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత పేదరి కంలో జన్మించిన బాబూజీ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని ఆయన పేర్కొన్నారు. జాతీయోద్య మంలో పాల్గొన్న బాబూజీ రాజ్యాంగ పరి షత్ సభ్యుడిగా సేవలందించారని, స్వాతం త్ర్యానంతరం తొలి ప్రధానమంత్రి జవహ ర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. కార్మిక పక్షపాతిగా గుర్తింపు పొందిన బాబూజీ రెండు దఫాలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా సేవలు అందించారని కలెక్టర్ తెలిపారు. దేశవ్యాప్తంగా కరవు తాండవిస్తున్నప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం విజయవంతంలో కీలక పాత్ర పోషించారని, రైల్వే, జాతీయ రవాణా శాఖ మంత్రిగా బాబూజీ తనదైన ముద్ర వేశారని, అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు బాబూజీ పోరాడారని, దళితుల అభ్యున్న తికి ఎంతగానో పాటుపడ్డారని కలెక్టర్ పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రావు జీవితాన్ని ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనప కలెక్టర్ డి వేణుగోపాల్, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి అనసూర్య, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ శాఖ అధికారి సంజీవరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి రమాదేవి, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా అధికారులు, అన్ని శాఖల సిబ్బంది మరియు కాకెల్లి సైమన్ కమిటీ కన్వీనర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పదవ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ, ఏప్రిల్ 05,( నేటి శుభోదయ): స్థానిక మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో శనివారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక సందర్భంగా విద్యార్థుల ఆనందం, భావోద్వేగం మిళితమైన అపురూప క్షణాలను అందరూ ఆస్వాదించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జి భాస్కరరావు, ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఎదురు అయ్యే ప్రతి సవాలను అవకాశంగా మార్చుకొని తమ కల లను నిజం చేసుకోవాలని, తమకున్న క్రమశిక్షణ ధైర్యం సమర్థత విజయానికి మార్గదర్శకాలు కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ అభిప్రాయాలను పంచుకుంటూ ఈ పాఠశాలలో పొందిన జ్ఞానం తమకు భవిష్యత్తులో మార్గ నిర్దేశం చేస్తుందని ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎప్పటికీ గుర్తుండి పోతుందని,ఈ పాఠశాలతో ఏర్పడిన అనుబంధం, పొందిన విద్య విలువలు ఆటలు పరీక్షల ఒత్తిళ్లు టీచర్ల శిక్షలు మరచిపోలేని మధురస్మృతులు గా మిగిలిపోతాయని భవిష్యత్తుకు బలమైన పునాదులు అవుతాయని భావోద్వేగంతో తెలియజేసినారు. ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి... పాట ప్రదర్శన ప్రతి ఒక్కరినీ భావోద్వేగానికి గురి చేసినది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### సింగరేణి యాజమాన్యం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

### బలహీన వర్గాల అభివృద్ధి కోసం కష్టపడిన వ్యక్తి జగ్జీవన్ రామ్

### మొలమూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



( నేటి శుభోదయ)పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:రామగిరి సెంటినరీ కాలనీలో బాబు జగజీవన్ రామ్,117 వ జయంతి వేడుకలు బిజెపి మాజీ మండల అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు మాజీ ఉప ప్రధాని 50 సంవత్సరాలు పార్లమెంట్ సభ్యునిగా 30 సంవత్సరాలు కేంద్రమంత్రిగా 5,6, శాఖలు పనిచేసిన పేద ప్రజల అభ్యుదయ కోసం దళితుల అభివృద్ధి కోసం పనిచేసిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ ఉప ప్రధానిగా బలహీన వర్గాల అభివృద్ధి కోసం కష్టపడ్డ వ్యక్తి అని అన్నారు. సింగరేణి యాజమాన్యం సెంటనరీ కాలనీ లో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్,బిజెపి నాయకులు ఇరుగారాల సంపత్, ఆసం సతీష, ప్రభాకర్, ప్రశాంత్, రాజశేఖర్, రోహిత్, జగదీష్, పాల్గొన్నారు.

## దళిత మహిళపై తప్పుడు కథనాలకు మూల్యం చెల్లించక తప్పదు

### దాసరి శేఖర్..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, ఏప్రిల్ 05, (నేటి శుభోదయ): స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు మాల మహానాడు జిల్లా కమిటీ సమావేశంలో మాల మహానాడు భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడుతూ దళిత మహిళ పట్ల అభ్యంతరంగా మాట్లాడుతూ తనని అవమానిస్తున్న తీరును మాల మహానాడు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లో సాంఘిక సంక్షేమ గురుకుల కు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న దళిత మహిళగా ఉండటం వల్ల ఏదిస్తున్న తీరును అందుకు నిదర్శనమని అన్నారు తాను చెయ్యని తప్పుకు శిక్ష అనుభవించేలా బలి పశువులు చేస్తున్నారని 20 సంవత్సరాలుగా ప్రిన్సిపాల్ గా సేవలు అందించడం జరిగిందని కొంతమంది విలేకరుల పేరు చెప్పి సందాలకి దందాలకి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని దళిత మహిళ ఉద్యోగస్తులపై తప్పుడు ఆరోపణ చేసే వారి తక్షణమే అధికారులు ఎట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని లేనిపక్షములు జిల్లా వ్యాప్తంగా అన్ని సంఘాలను కలుపుకొని ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కందుల పాపయ్య సినీగిరి సిటీ బాబు రమేష్ శీను తదితరులు పాల్గొన్నారు

## బాబు జగజ్జీవన్ రావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన గడ్డం భాస్కర్ మాదిగ



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): స్వాతంత్ర సమరయోధుడు, భారత ఉప ప్రధాని బాబు జగజీవన్ రావ్ సేవలు చిరస్మరణీయమని మాదిగ రాజ్యాంగ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డం భాస్కర్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కులంలో పుట్టి అకుంఠిత దీక్షతో అంచలంచలుగా ఎదిగి దేశ అత్యున్నత పదవి వరకు చేరుకున్నారని ఆయన కొనియాడారు. అలాంటి మహనీయుల జీవితాలను ఆశయాలను పాటిస్తూ అనుసరిస్తూ నేటి సమాజం ముందుకు పోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు

## కల్వచర్ల రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ

## ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



(నేటి శుభోదయ) పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :రామగిరి-05తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలైన తెల్ల రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉమ్మడి కల్వచర్లలోని కన్నూరి శ్రీనివాస్, రాపల్లి జానకిరామ్ గార్ల రేషన్ దుకాణాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.ఎన్నికలకు ముందిచ్చిన కాంగ్రెస్ పార్టీ మాటకు కట్టుబడి ప్రభుత్వంపై ఆర్థిక భారం పడిన పేదలకు నాణ్యమైన ఆహారం అందించాలని సంకల్పంతో సన్న బియ్యం పంపిణీ చేస్తుందని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలిపాక సారయ్య, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచులు గంట పద్మ, ఎండి మంజూర్, మాజీ ఎంపీటీసీ కొట్టే సందీప్, మాజీ ఉపసర్పంచులు ముచ్చకుర్తి శ్రీనివాస్, వేము కనకయ్య, నాయకులు ఒర్రె స్వరూపసదయ్య యాదవ్, నాంసాని సందీప్, రేండ్ల కృష్ణమూర్తి, ఆసం రాజు, బూడిది రాజేందర్, ఈరు రాజయ్య, వేముల సంపత్, ఆర్ల శ్రావణ్, అప్పాల భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన

## రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



( నేటి శుభోదయ) పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:05: రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ 8 లైన్ కాలనీ 17వ డివిజన్లో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం పేదలకు అండగా నిలబడటం నిత్యవసర వస్తువుల్లో ముఖ్యమైన బియ్యాన్ని ఉచితంగా అందించడం ద్వారా ప్రజలపై ఆర్థిక భారం తగ్గుతుంది. రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతగా ప్రజల సంక్షేమం కోసం పని చేస్తోంది. రామగుండం నియోజకవర్గంలో ప్రతి అర్హుడికి ఈ పథకం ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నాం అని అన్నారు.అనంతరం ఆయన స్థానిక ప్రజలతో ముఖాముఖి జరిపి వారి సమస్యలు తెలుసుకున్నారు.సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మారెల్లి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేశ్, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,



## ఏప్రిల్ 8న జరిగే ప్రజా ధర్నా ను విజయవంతం చేయండి

### ఏ వెంకన్న జిల్లా నాయకులు సి పి ఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ



(నేటి శుభోదయ) పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి: రామగిరి-05 : ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలిని ఏప్రిల్ 8న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ప్రజా ధర్నా పోస్టర్ సెంటనరి కాలని లో ఐ ఎఫ్ టీ యు ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు.అనంతరం సిపిఐ .(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఏ వెంకన్న మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా హత్యాకాండ కు తెగబడుతున్నాయని అన్నారు.చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్య గావిస్తున్నారు. ఈ హత్యకాండను ప్రత్యేకించి ఆదివాసి జాతిని స్వదేశీ,విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు,మేధావులు, ఆలోచనపరులు తీవ్రంగా వ్యతిరేకించి ఖండించాలని అన్నారు. సి పి ఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ ఎప్రిల్ 8న రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ధర్నా చౌక్ (ఇందిరా పార్క్) వద్ద మహా ధర్నా ను తలపెట్టింది.ఈ ప్రజా ధర్నా లో పాల్గొని మధ్య భారతంలోని ఆదివాసీ ప్రజానీకం జల్, జంగిల్, జామీను- ఇజ్జత్ హమారా హై" అంటూ అడవిని, అడవిలోని సహజ సంపదను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీల విరోచిత పోరాటం పై క్రూర మారణకాండను నిరసిద్దామని అన్ని వర్గాల ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.అడవుల్లో అపారమైన ఖనిజ సంపదను ఖనిజ నిక్షేపాలను వనరులను రక్షించడం ద్వారానే తమ జీవిత మనుగడ ఆధారపడి ఉందని పోరాడుతున్న అడవి బిడ్డలకు కొండంత అండగా నిలబడుదాం అన్నారు. ఏప్రిల్ 8న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జరిగే ప్రజా ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు పీ రమేష్, రాజనర్స్, జీ లింగయ్య, సంపత్, ఎస్కే ఇమామ్,రాజమౌళి, సదయ్య, ఓదెలు, రాజమౌళి,యాకుబ్, కుమార్, శ్రీనివాస్, రమేష్,సురేష్. లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఎస్ఎఫ్ఐ 5 వ మహాసభను జయప్రదం చెయ్యండి

### జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్

### కాటారం డివిజన్ కార్యదర్శి శ్రావణ్ ( చేరాలరవీందర్ నేత, మంథని ఆర్ సీ)



మంథని, ఏప్రిల్ -05 ( నేటి శుభోదయ దినపత్రిక : తెలంగాణ రాష్ట్ర ఎస్ఎఫ్ఐ ఐదవ మహాసభను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్ శనివారం మంథని నియోజకవర్గం,జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్ కేంద్రంలో ఈనెల ఖమ్మం జిల్లాలో 25, 26, 27 తేదీలలో జరిగే ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభల వాల్ పోస్టర్ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు స్మరణ్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయిస్తామని చెప్పి విద్యార్థులను మోసం చేస్తుందని అన్నారు. విద్యార్థుల సమస్యలపై రాష్ట్రంలో ఈ మహాసభలు విద్యారంగ సమస్యలపై చర్చించుకొని భవిష్యత్ కార్యచరణ రూపొందించుకొని విద్యార్థుల పక్షాన ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుంది. 5 వ మహాసభను జయప్రదం చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల అధ్యక్షుడు సాగర్ కాటారం డివిజన్ కమిటీ సభ్యులు తరుణ్,సాగర్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఆధ్వర్యంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు





**(నేటి శుభోదయ):** (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి) : కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు దేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది డా.బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఆయన 118 వ జయంతి పురస్కరించుకొని స్థానిక కనిగిరి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో గల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. అనంతరం జరిగిన కార్యక్రమంలో వైసీపీ నాయకులు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, అణగారిన ప్రజలకు సమాన హక్కుల కోసం అలుపెరుగని కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త జగ్జీవన్ రామ్ అని అన్నారు..స్వాతంత్ర్య సమర యోధులు,మానవతావాది, మహోన్నతమూర్తి, పదవులకే వన్నె తెచ్చిన అజాతశత్రువు, కార్మిక పక్షపాతి డా. బాబూ జగ్జీవన్ రామ్ అని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు..ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోని ఉన్నంతంగా ఎదగాలని కోరారు..ఎన్నో శాఖలకు మంత్రిగా ఉప ప్రధానిగా బాబూజీ 30 ఏళ్లకు పైగా అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.. ఈ కార్యక్రమం లోమడతల కస్తూరి రెడ్డి,దంతులూరి ప్రకాశం,ఆవుల భాస్కర్ రెడ్డి,కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,పులి శాంతి, తమ్మినేని సుజాత,రాచపూడి మాణిక్యాల రావు,చింతగుంట్ల సాల్మన్,డాక్టర్ షేక్ నాయబ్ రసూల్,సిరుప గోవర్ధన్ రెడ్డి,డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి,వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, పల్నాటి భాస్కర్ రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి,పోలక సిద్ధారెడ్డి,గూడూరి అనిల్ కుమార్,అయిమోల్ల నాగమణి,గాలి నాగేశ్వరరావు,దాసరి మురళి,ఎర్రబల్లి దేవరాజు,నక్కా రామకృష్ణ,గూడూరి అబ్రహం లింకన్, ఏకులసుబ్బారెడ్డి, ముల్లంగి శ్రీహరి రెడ్డి,తాతపూడి నాని, గోన జేమ్స్,దమ్ము వెంకటయ్య,దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి,సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి,గోన సదానందం,షేక్ షఫీ,సోషల్ మీడియా అత్యాల ఇసాక్, గోడి నారాయణ రెడ్డి,మడతల వెంకటేశ్వర రెడ్డి,తమ్మినేని ఉమాశంకర్ రెడ్డి,బలసాని యోహాశివా,షేక్ ఖాదర్ జిలాని, చెంచులు,పలుకూరి భాస్కర్,మేషక్,ఇండ్ల శ్రీకాంత్, కంటూ కేశవ,షేక్ గాంధీ,షేక్ షకీలా, సుస్మిత తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఇబ్రహీంపట్నం లోని సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ...

### ప్రజలు , అధికారులతో కలిసి సన్నబియ్యం తో వండిన అన్నం తిన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ....



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 5 ( నేటి శుభోదయం): రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మండల కేంద్రంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా సన్న బియ్యం పంపిణీని ప్రారంభోత్సవం చేశారు. ప్రతి 500 తెల్ల కార్డులకు ఒక రేషన్ డీలర్ ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం ఇవ్వడం వలన పక్కదారి పడుతున్నాయి అంటూ ప్రభుత్వం ప్రోటీన్ పోషకాలు కలిగి ఉన్న సన్నబియాన్ని పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి తెలిపారు.రేషన్ కార్డులను పూర్తిగా ఆన్లైన్ చేయడం ద్వారా రేషన్ డీలర్లు భయాందోళనలకు గురికా వద్దని అన్నారు.రేషన్ డీలర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాలను అమలు చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరి లబ్ధిదారునికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్లు తప్పనిసరిగా అందజేస్తామని, రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు లక్ష నుండి నాలుగు లక్షల రూపాయల వరకు అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే, అధికారులు, సన్నబియ్యం తో వండిన ఆహారాన్ని ప్రజలతో కలిసి భోజనం చేశారు.

## ఐటీడీఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం

### భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు.

### పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, ఏప్రిల్ 05, (నేటి శుభోదయ),: గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రాచుర్యంలోకి తేవడానికి ఐటీడీఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం



వెంకటరావు మరియు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం ను వారు సందర్శించి మ్యూజియంలో ఏర్పాటు చేసిన పెయింటింగ్ చిత్రాలను కళాఖండాలను, పాతకాలపు మట్టి ఇండ్లు, చిన్నారులకు నిర్మాణం చేపట్టిన ఆట స్థలము బోటింగ్ పాయింట్, బాక్స్ క్రికెట్, బీచ్ వాలీబాల్ స్థలాలను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ దట్టమైన అటవీ ప్రాంతంలో నివసించే ఆదివాసి గిరిజనుల జీవన విధానాలు, సాంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, వారు పూజించే దేవతామూర్తులు సహజత్వాన్ని ఉట్టిపడేలా ఉన్నాయని, మ్యూజియంలోని పాతకాలపు కళాఖండాలను, గిరిజనులు ఉపయోగించే పనిముట్లను చూస్తే మా చిన్ననాటి స్మృతులు గుర్తుకు వస్తున్నాయని అన్నారు. నేటితరం యువతీ యువకులకు గిరిజన జీవన విధానాలను ఆచార వ్యవహారాలను తెలియజేసే విధంగా మ్యూజియం ఏర్పాటు చేయడం నిజంగా గిరిజన సంస్కృతి అంతరించిపోకుండా సజీవంగా ఉంటుందని, ఇంతటి మహత్తరమైన మ్యూజియం ఏర్పాటుకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మరియు ఐటీడీఏ యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో బాధ్యతగా మ్యూజియమును సర్వ సుందరంగా తయారు చేసినందున వారందరికీ అభినందిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం ప్రాజెక్టు అధికారి శాసనసభ్యులు ఇద్దరిని మ్యూజియంలోపల కళాఖండాలను పెయింటింగ్ చిత్రాలను మట్టి ఇళ్లను చూపించి వాటికి సంబంధించిన చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మ్యూజియం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేపపిల్లల బదులుగా మత్స్య సొసైటీ అకౌంట్లలో నగదు జమ చేయాలి

### ఎన్ సి డి సి, స్కీమ్ ని కొనసాగించాలని, 90 శాతం సబ్సిడీతో మత్స్యకారులకు రుణాలు ఇవ్వాలని.

### టిఎంకె ఎంకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా డిమాండ్



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 5 (నేటి శుభోదయ): ఈరోజు ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామంలోని ముదిరాజ్ సంఘం కార్యాలయం వద్ద చెరువులు కుంటలు,కాల్వలు కబ్జాదారుల నుండి రక్షించాలని, ఎఫ్ టి ఎల్ హద్దు రాళ్ల ఎర్పాటు చేయాలని,ఉచిత చేపపిల్లల బదులుగా మత్స్య సొసైటీ అకౌంట్లలో నగదు జమ చేయాలి,ఎన్ సి డి సి, స్కీమ్ ని కొనసాగించాలని, 90 శాతం సబ్సిడీతో మత్స్యకారులకు రుణాలు ఇవ్వాలని. మత్స్యకారులతో సంతకాల సేకరణోద్యమం జరిగింది. ఈ కార్యక్రమానికి టిఎంకె ఎంకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా, ముఖ్య అతిథిగా హాజరై అయినా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి మత్స్య సొసైటీ చెరువులు, కుంటల్లో కావాల్సినంత చేప రొయ్య పిల్లలను ఉచితంగా పంపిణీ చేయడానికి సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఉచిత చేపపిల్లల సరఫరాలో అవకతవకలను నిర్మూలించి మత్స్యకారులకు న్యాయం చయాలని, టెండర్ల ప్రక్రియను రద్దు చేసి మత్స్య సొసైటీ అకౌంట్లలో నగదు జమ చేయాలని, ఈ ఏడాది బడ్జెట్ ను సవరించి మత్స్య పరిశ్రమ అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమానికి 5 వేల కోట్లు రూ, కేటాయించాలని డిమాండ్ చేశారు... రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్న రియల్ ఎస్టేట్ - రాజకీయ బడా బాబుల నుండి చెరువులు కుంటలను రక్షించాలని,50 సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు 5 వేల రూ వృద్దుల పింఛను ఇవ్వాలని,కేంద్ర ప్రభుత్వం ఎన్ సి డి సి,స్కీమ్ ఎందుకు రద్దు చేసిందని దానిని వెంటనే పునరుద్ధరణ చేసి మత్స్యకారులకు 90 శాతం సబ్సిడితో రుణాలు ఇవ్వాలని, డిమాండ్ చేశారు.ఈ సమస్యలు పరిష్కరించకుండా తాత్సరం చేస్తే.ఏప్రిల్ మే నెలలో రాష్ట్ర వ్యాప్తంగా మత్స్య సహకార సంఘాలు చేపల మార్కెట్లలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వేలు,సంతకాల సేకరణ చేసి అధ్యయనం చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై విస్తృతంగా కరపత్రాల ద్వారా ప్రచారం చేసి మే నెలలో రాష్ట్రవ్యాప్తంగా మండల జిల్లా స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్ మాట్లాడుతూ పోల్కంపల్లి లోని నాగులమ్మ చెరువు నుండి బురు కుంటా వరకు ఉన్న కాల్వను వెంటనే మరమ్మత్తులు చేయాలని, కథాన్ చెరువు కట్టను ధ్వంసం చేసారని దానిని వెంటనే యదావిదిగా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చనమోని శంకర్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రావణమోని రాజు, సొసైటీ అధ్యక్షులు కావాలి లక్ష్మయ్య, కార్యదర్శి పూల శ్రీను,ఉపాధ్యక్షులు బిక్షపతి,కట్టెల రాజు,కావాలి నర్సింహ్మా, రమేష్, తదితరులు పాల్గొన్నారు ..

## బాబు జగజీవన్ రావ్ 118 వ జయంతి

### ఘన నివాళులు అర్పించి పూలమాలతో అలంకరించిన ఎమ్మార్పీఎస్ ఎస్సీ సీనియర్ నాయకులు

### రాయనుంతల సురేష్ మాదిగ, సీనియర్ నాయకుడు అల్లి అచ్చయ్య

**(నేటి శుభోదయ):** 5 ఏప్రిల్ పల్నాడు జిల్లా నరసరావుపేట : పలనాడు జిల్లా కేంద్రమైన





నరసరావుపేటలో బాబు జగజీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు మన దేశంలో ఎన్నో ఉద్యమాలు అందులో బాబు జగజ్జీవన్ రావు దళితుల కోసం వారి సంక్షేమం కోసం ఎన్నో ఉద్యమాలు చేసి పాటుపడ్డారు వారి ఉన్నతి కొరకు ఎనలేని కృషి చేశారు . పాకిస్తాన్ భారత్ యుద్ధ సమయంలో తన రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు యుద్ధం రాకుండా నివారణ చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు



రాయనుంతల సురేష్ మాదిగ మాట్లాడుతూ బాబు జగజీవన్ రావ్ ఇండియాలో ఆహార కొరత ఏర్పడినప్పుడు తాను ఆహార మంత్రిగా ఉన్నప్పుడు ఆహారం కొరత రానివ్వకుండా గిడ్డంగులలో ఆహార నిల్వ లు ఉంచి కాపాడిన వ్యక్తి బాబుజి కాంగ్రెస్ని తిరుగుబాటు చేసి జనతా పార్టీ పెట్టి తిరుగులేని నాయకునిగా ఎదిగి సొంతగా 15 మంది ఎమ్మెల్యేలు గెలిపించుకొని తన అవసరం కాంగ్రెస్ పార్టీకి కావాలన్నప్పుడు మద్దతిచ్చి కేంద్ర ప్రభుత్వంలో కీలక పదవులు చేపట్టిన మహోన్నత వ్యక్తి బాబు జగజ్జీవన్ రావు అని ఆయన అన్నారు మొట్టమొదటి ఉప ప్రధాని చేసిన దళితుల్లో దక్కించుకున్నాడు కార్యక్రమంలో గురజాల డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ రాయనుంతల సురేష్ ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు దళిత టిడిపి సీనియర్ నాయకులు అల్లి అచ్చయ్య మాదిగ నివాళులర్పించిన అర్పించారు

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రామగిరి మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్



(నేటి శుభోదయ) పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: రామగిరి-05: రామగిరి మండల మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ బుధవారం పేట గ్రామంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించి రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల గురించి ఆలోచన చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. గతంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి పనిచేసిన శ్రీధర్ బాబు పేదలకు రేషన్ ద్వారా 9 రకాల నిత్యవసర సరుకులను అందజేయడం జరిగిందని గుర్తు చేశారు.గ్రామంలోని ప్రతి ఒక్క రేషన్ కార్డుదారునికి సన్నబియ్యం అందుతుందని అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులను అందివ్వడానికి కార్యచరణ రూపొందిస్తుందని త్వరలోనే అమలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుద్ధార్తి బుచ్చయ్య, దేవునూరి రజిత శ్రీనివాస్, మొగిలి నరేష్,గ్రామ శాఖ అధ్యక్షులు బావు రాయమల్లు, డీలర్ కన్నూరి మల్లేష్, దేవునూరి రాజేష్, బావు కత్తెరసాల, కన్నూరి రాజేశం, పెంద్రు కమలాకర్ రెడ్డి, బావు పెద్ద కత్తెరసాల, పెంద్రు మనమ్మ, ఆరెల్లి శ్రీనివాస్, కన్నూరి శ్రావణ్, లింగన్నపేట శ్రీనివాస్, కన్నూరి వివేక్,బెజ్జల సంజీవ్,జిల్లాల గట్టయ్య,కన్నూరి గట్టయ్య, జలంపల్లి రాయమల్లు,కన్నూరి కొమురయ్య, కన్నూరి పోచారం, తార, లక్ష్మి, గట్టుమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు లో అంబేద్కర్ విగ్రహం తొలగింపు ఉండదు

### రామగుండం ఇంచార్జి మున్సిపల్ కమిషనర్, అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ.




మంథని / రామగుండం, ఏప్రిల్ -05,**(నేటి శుభోదయ):** పెద్దపల్లి జిల్లా రామగుండం (గోదావరిఖని) రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహం తొలగింపు ఉండదని స్థానిక సంస్థల అదనప కలెక్టర్ %డ% రామగుండం ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ జే.అరుణశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గోదావరిఖని బస్టాండ్ చౌరస్తాలో రోడ్డు వెడల్పులో అంబేద్కర్ విగ్రహం తొలగిస్తారని కొందరు అపోహలు సృష్టిస్తున్నారని, ప్రజలు ఎవరు ఇటువంటి అపోహలను నమ్మ వద్దని, రోడ్డు వెడల్పులో విగ్రహాల తొలగింపు ఎట్టి పరిస్థితుల్లో ఉండదని, ప్రజలు అనవసర ఆందోళనకు గురి కావద్దని అదనపు కలెక్టర్ తెలిపారు.

## విస్సన్నపేటలో ఘనంగా డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



విస్సన్నపేట : నేటిశుభోదయ (ప్రతినిధి కమలాకర్): డాక్టర్ బాబు జగజ్జివన్ రామ్ జయంతి వేడుకలను విసన్నపేటలో బహుజన ఐక్య వేదిక మరియు బిజెఆర్.యం సమన్వయం తో ఐక్యవేదిక అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు తొలుత బాబు జగజ్జీవన్ రావ్ విగ్రహానికి డాక్టర్ అంబేత్కర్ విగ్రహనికి ఐక్య వేదిక సభ్యులు సెక్రటరీ కొండారాజకుమార్, బహుజన ఐక్య వేదిక గౌరవ అధ్యక్షులు గొర్రె లాజరస్ తదితర సభ్యులు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ విజయ్,తదితర ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు,సభాధ్యక్షులుగా లక్ష్మయ్య వ్యవహరించగా బిజెఆర్ఎం యువకులు విస్సన్నపేట ప్రధాన రహదారులలో మేళ తాళాలతో అంబరాన్ని అంటే సంబరాల నడుమ విసన్నపేట సెయింట్ థెరీసా హై స్కూల్ నుంచి అంబేత్కర్ సెంటర్ వరకు భారీ ఊరేగింపుగా జన సందోహంతో వీధులన్నీ సంబరాలతో ముంచెత్తారు అనంతరం ప్రముఖ వక్తలు బాబు జగజ్జీవన్ రావ్ అణగారిన జాతులకు చేసిన సేవలను ప్రస్తావిస్తూ వారి ఖ్యాతిని చాటారు,ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బహుజన ఐక్య వేదిక సభ్యులు వివిధ పార్టీల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ పతాకానికి తీసుకువెళ్లారు కనీ విని ఎరుగని ప్రసంగాలతో అంబేత్కర్ సెంటర్ జన సందోహంతో మారుమ్రోగింది

## బాబు జగ్జీవన్ రావు 118జయంతి

### బాబు జగజీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన కారంపూడి. ఎమ్మార్వో వెంకటేశ్వర్ నాయక్.



**(నేటి శుభోదయ):** 5 ఏప్రిల్ పల్నాడు జిల్లా కారంపూడి : మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను కారంపూడి తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించారు తాసిల్దార్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన 118 వ జయంతి వేడుకలు వెంకటేశ్వర నాయక్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది వారి సిబ్బందులతో బాబు జగ్జీవన్ రావ్ తాసిల్దార్ వెంకటేశ్వర నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దళిత ఆనగారిన జాతులకు చేసిన సేవలు ప్రస్తావిస్తూ వారి ఖ్యాతిని చాటారు భారతదేశంలో మొట్టమొదటి, ఆఖరి దళితులలో ప్రధానమంత్రిగా బాబు జగ్జీవన్ రావ్ కొనసాగారని ప్రధానిగా ఆయన దేశాన్ని సేవలందించారని అన్నారు. దేశ వ్యవసాయశాఖ మంత్రి, మరియు దేశ రక్షణ శాఖ మంత్రిగా దేశానికి సేవలు అందించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు దేశ ఉప ప్రధానిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశంలో హరిత విప్లవాన్ని తీసుకువచ్చారని, తన జీవితమంతా కూడా



అంటరానితనం నిర్మూలన కొరకు పాటుపడ్డారని ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటేశ్వర నాయక్ ,ఆర్ ఐ లు, వి ఆర్ ఓ లు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి

## ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ పల్నాడు జిల్లా వారి ఆధ్వర్యంలో



(నేటి శుభోదయ): 5 ఏప్రిల్ పల్నాడు జిల్లా నరసరావుపేట: పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు అధ్యక్షతన ఈ దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు నరసరావుపేటలోని పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నుండి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వరకు జరిగిన ర్యాలీ కార్యక్రమంలో మొదటిగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసే ఘనంగా నివాళు లర్పించి జోహార్ బాబు జగ్జీవన్ రామ్ కొనసాగిస్తాం బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను అంటూ నినాదాలు చేస్తూ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నుండి జిల్లాకలెక్టర్ ఆఫీస్ వరకు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు, ముఖ్య అతిథి నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవిందు బాబు డిఆర్వో మురళి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు దళిత ప్రజా సంఘాల కుల సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు విద్యార్థులతో ర్యాలీగా వెళ్లారు. అనంతరం కలెక్టర్ ఆఫీస్ లోని జాషువా కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటుచేసిన 117వ జయంతి కార్యక్రమాలు జ్యోతి ప్రజ్వలన చేసి, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడా ఆరవిందు బాబు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఈ దేశానికి సమాజానికి అందించిన సేవలు మరువలేనివని, ఆయనను స్పూర్తిగా తీసుకొని వారి ఆశయాలను కొనసాగించాలని తెలియజేస్తూ వారి సేవలను కొనియాడారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ బర్త్ డే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ కులరహిత సమాజం కోసం,దళితుల కోసం పోరాడిన మహానీయుడు బాబు జగ్జీవన్ రావ్ అని, ఆయన స్వాతంత్రం కోసం సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం వారి అభ్యుదయం కోసం కృషి చేసిన సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ మురళి, నరసరావుపేట ఆర్డీవో, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఎన్ డి ఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు దళిత బహుజన కుల ప్రజా సంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు





# శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని కరపత్రం ఆవిష్కరణ



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి పామూరు): జన విజ్ఞాన వేదిక జిల్లా శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని శనివారం కరపత్రం ఆవిష్కరణ జరిగింది. పామూరు మండలంలో ఏప్రిల్ 13వ తేదీన జరిగే జనవిజ్ఞాన వేదిక జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ టీ చెన్నకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించి పామూరులో జరిగిన సమావేశంలో జన విజ్ఞాన వేదిక గత 37 సంవత్సరాలుగా ప్రజలలో శాస్త్రీయ ఆలోచన విధానాన్ని పెంపొందించడానికి కృషి చేస్తున్నదని సామాజిక సాంకేతిక రంగాలలో నిరంతరం వచ్చే మార్పులను సైన్స్ వ్యతిరేకంగా కార్యక్రమాలను ప్రశ్నించి సైన్సు సైన్స్ గొప్పతనాన్ని ప్రజలకి విద్యార్థులకు తెలియజేస్తున్నమని విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జయప్రకాష్ అన్నారు. ఏప్రిల్ 13వ తేదీన పామూరులోని ఆల్ఫా స్కూల్ గ్రౌండ్స్ నందు బహిరంగ సభ మరియు సైన్స్ ఎక్స్పో కళ్లకు గంతలు కట్టుకొని బండి నడపడం మండే నూనెలో నుంచి బజ్జీలు తీయటం వంటి కార్యక్రమాలు ఉంటాయని, ఈ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ గారు వస్తున్నారని పామూరు మండల కార్యదర్శి శంకర్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాలకొండ రెడ్డి జిల్లా నాయకులు రమణయ్య ఖాజా హుస్సేన్ శ్రీనివాస్ రెడ్డి వెంకటేష్ మండల బాధ్యులు వెంకట్రావు అబ్దుల్లా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు ఉదయ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఫోటో ఒకటి కరపత్రం ఆవిష్కరిస్తున్న జె వి వి నాయకులు.

# దేవాలయాల్లో రావిచెట్టు, వేపచెట్టు ఎందుకు ఉంటాయి!



పులిచెర్ల,ఏప్రిల్ 05 ,(నేటి శుభోదయ : యశ్వంత్ రెడ్డి):- హిందూ సంప్రదాయాలలో ప్రతి ఒకటి అద్భుతమే,ప్రతి ఒక్కటీ జీవనవిధానానికి సంబంధించినవే. అందుకే చాలా ఆలయాలలో రావిచెట్టు, వేపచెట్టు ఉంటాయి, ఎక్కువ చోట్ల రావి, వేప చెట్లు కలిపి ఉంటాయి. రావిచెట్టును విష్ణు స్వరూపంగానూ, వేపచెట్టును లక్ష్మీస్వరూపంగానూ భావించి పెళ్లిళ్లు చేయిస్తుంటారు. అలా పెళ్లి చేసిన జమిలి వృక్షానికి భక్తితో ప్రదక్షిణలు చేస్తుంటారు. ఇలా జంట వృక్షాలను పూజిస్తే దాంపత్య దోషాలు తొలగి సంసారం సజావుగా సాగుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి.అంతేకాదు, ఆ రెండు వృక్షాల మీదినుంచి వచ్చే గాలికి శారీరక, మానసిక రుగ్మతలను పారద్రోలే శక్తి ఉందని ఆధునిక పరిశోధనలు సైతం నిరూపిస్తున్నాయి. జోతిష శాస్త్రం ప్రకారం శనిదోషం పోవాలంటే ప్రతిరోజు రావిచెట్టు నీడన నిలబడటం, రావిచెట్టుకి నమస్కారం చెయ్యడం, రావిచెట్టుకు ప్రదక్షిణ చేయడం, శనివారం నాడు మాత్రం రావిచెట్టుని హత్తుకోవడం మంచిదని, ఈ విధంగా కొన్ని రోజులు చేస్తే శనిదోషం తొలుగుతుందట. రావిచెట్టు నీడన కొంచం సేపు కూర్చుంటే రక్తపోటు సక్రమ రీతిలో ఉంటుందని, రావిచెట్టు గాలి మంచి ఆలోచనలు కలిగిస్తుందనీ చెబుతారు వైద్యులు.అదేవిధంగా వేపచెట్టుకు కూడా ఎన్నో ఔషధ గుణాలున్నాయి. వేప చెట్టు గాలికి అన్నో రోగాలను కలిగించే క్రిములు చచ్చిపోతాయి, అమ్మవార్లకు వేపాకు బాగా ఇష్టం. అందుకే జాతర్ల సమయంలో వేపాకు ఎక్కువగా వాడతారు.

# కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ రమాదేవి శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలిపిన పాలపర్తి



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు) : కనిగిరి ఏఎంసీ చైర్మన్ గా టిడిపి యువ నాయకులు, ట్రబుల్ షూటర్ యారవ శ్రీనివాసులు సతీమణి యారవ రమాదేవి ని డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనలతో రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా పామూరు పట్టణంలో టిడిపి నాయకులు, యారవ అభిమానులు టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ టిడిపి నాయకులు, పామూరు నీటి సంఘం అధ్యక్షులు పాలపర్తి రమణయ్య యారవ శ్రీనివాసులు దంపతులను ఫోన్ ద్వారా అభినందించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది

# కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ రమాదేవి శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలిపిన ఆంచూరి



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు) : కనిగిరి ఏఎంసీ చైర్మన్ గా టిడిపి యువ నాయకులు, ట్రబుల్ షూటర్ యారవ శ్రీనివాసులు సతీమణి యారవ రమాదేవి ని డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనలతో రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా పామూరు పట్టణంలో టిడిపి నాయకులు, యారవ అభిమానులు టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పామూరు పంచాయతీ పరిధిలోని గోపాలపురం సీనియర్ టిడిపి యువ నాయకులు అంచూరి వెంకట్ రెడ్డి యారవ శ్రీనివాసులు దంపతులను ఫోన్ ద్వారా అభినందించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది

# మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాలి

## ప్రభుత్వ పథకాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలి

## పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాల్

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ - 05 ( నేటిశుభోదయ దినపత్రిక): మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో లిబస్టాండ్ సమీపంలో




నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు. బస్టాండ్ సమీపంలో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఉన్నత జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళు లు అర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.....ఆయన జీవితంలో అంటరానితనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక అంశాలను చూశారని కలెక్టర్ తెలిపారు. చిన్నతనంలో పాఠశాలలో అంటరానితనం సమస్యతో అనేక బాధలు అనుభవించారని, 29 ఏళ్ళ వయస్సులో శాసన మండలి సభ్యునిగా, 1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు. 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రి గా పని చేశారని, స్వాతంత్ర్య వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో 30 సంవత్సరాల పాటు వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని తెలిపారు. కార్మిక శాఖ మంత్రిగా పని చేసే సమయంలో కనీస వేతనం చట్టం తీసుకొని వచ్చారని, ఆహార సంక్షోభ సమయంలో వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యత తీసుకొని హరిత విప్లవం తీసుకుని వచ్చారని, రైల్వే శాఖ మంత్రిగా అత్యధిక కిలో మీటర్లు రైల్వే లైన్ వేసారని, 1971 లో ఇందిరా గాంధీ నాయకత్వంలో రక్షణ శాఖ మంత్రిగా బంగ్లాదేశ్ ఏర్పాటు లో కీలకపాత్ర పోషించారని అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం చిన్నతనం నుంచే ఆయన కృషి చేశారని, అనేక ఒడిదుడుకులలో కూడా తట్టుకొని నిలబడి ఉద్యమాన్ని కొనసాగించారని అన్నారు. మహనీయుల స్పూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పథకాలను జిల్లా యంత్రాంగం కట్టుదిట్టంగా అమలు చేస్తుంద ని, పరిపాలనలో ఎదురయ్యే సమస్యలు పరిష్కరిస్తూ అర్హులందరికీ పథకాల ద్వారా లబ్ధి చేయడానికి ఇలాంటి వేదికల ద్వారా అందించే ఫీడ్ బ్యాక్ దోహద పడుతుందని కలెక్టర్ తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయుల జీవితాలు నుండి మనమంతా స్పూర్తి పొంది మంచి సమాజం రూపోందించే దిశలో ప్రయాణం సాగించాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ.... డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని, అతి చిన్నవారైనందున బేబీ మినిస్టర్ గా పిలవబడే వారని, రాజకీయాల్లో అత్యుత్తమ పార్లమెంటేరియన్ గా, సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్త గా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. చిన్న వయస్సు నుంచి విద్య పై శ్రద్ధ వహించి ఆ కాలంలో బీఎస్సీ పట్టా సాధించారని, 30 సంవత్సరాల పాటు వివిధ శాఖల మంత్రిగా కృషి చేసి దేశానికి సేవ చేశారని కొనియాడారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నిరుపేదల ఆకలి తీర్చేందుకు వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని ప్రోత్సహించా రని , అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని తెలిపారు. రాజ్యాంగ సవరణ లో అణగారిన వర్గాలకు న్యాయం చేస్తూ



అనేక మార్పులను జగ్జీవన్ రావ్ తీసుకొని వచ్చారని ఆయన తెలిపారు. జగ్జీవన్ రామ్ స్పూర్తితో మనమంతా సమాజానికి సేవ చేస్తూ మంచి పేరు తీసుకుని రావాలని, కాలం, ప్రాణం పోతే మళ్ళీ తిరిగి రావని, వీటిని సద్వినియోగం చేసుకుంటే దారిద్రంలో ఉన్నవారు సైతం ధనవంతులుగా ఆవిర్భవించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప,రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, టి.ఎన్.జి. ఓ. అధ్యక్షులు బోంకూరి శంకర్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు,ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫార్మ భూమిలో బలవంతంగా కంచె వేయటం అపకపోతే

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అడ్డు కుంటాం

## ఫార్మ రైతులకు అండగా త్వరలో పాదయాత్ర కొనసాగిస్తాం

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 5 (నేటి శుభోదయ): కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి గారు రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టు కోకుండా మట మార్చింది. మొన్న మేడిపల్లి గ్రామానికి పెద్ద ఎత్తున ఫోలిస్ బలగాలతో అధికారులు వచ్చి ఫార్మ చుట్టు కంచె వేయటాన్ని వ్యతిరేకస్తూ రైతులు అడ్డుకున్నారు కోర్టులో స్టే ఉండగా మాభూముల మీదికి ఎట్లా వస్తారు. అని ఫోలీసులను నీలేయడం జరిగింది ప్రభుత్వ భూమికి ఎకరాకి 121 గజాల స్థలం ఇస్తామని సర్టిఫికెట్ ఇచ్చి నేటికీ స్థలం చూపకుండా ఎట్లా కంచె వేస్తారని రైతులుపెద్ద ఎత్తున తిరగ బడటంతో ఫోలుసులు బెదిరించి అరెస్టులు చేసి కేసులు పెడతామని బెదిరించి కంచే వేస్తున్న విషయం పై నిరసిస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ రోజు మేడి పల్లి గ్రామ పంచాయతీ ముందు నిరసన చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య వచ్చి మాట్లాడుతూ గత %దీ=ూ% ప్రభుత్వం ఫార్మ సిటీ పేరుతో యాచారం కందుకూ ర్ మండలాల్లో 9 గ్రామాలల్లో బలవంతంగా భూసేకరణ చేసింది అప్పట్లో సీపీఎం పార్టీ పెద్ద ఎత్తున పోరాటం చేసిన సంగతి తెలుసు గత ప్రభుత్వం 2013 చట్ట ప్రకారంగా కానీ మార్కెట్ ధర ప్రకారంగా భూసేకరణ చేయకుండా 45 జీవో తెచ్చి అతి తక్కువ ధరకు భూములు సెకరించింది . ప్రభుత్వ భూమికి ఎకరాకి 121 గజాల స్థలం ఇస్తమని సర్టిఫికెట్ ఇచ్చి నేటికీ ఇంటి స్థలం చు పెట్టలేదు . 80%ూ% వందల మంది రైతులు 2500 ఎకరాల భూమి ఫార్మ కు ఇయ్యమని కోర్టును ఆశ్రయించారు కోర్టుకూడా రైతులకు అనుకూలంగా తీర్పును ఇచ్చింది స్టే వుంది ఎన్నికల ముందు కాంగ్రెస్ అగ్ర నాయకులు అందరు రైతుల తరపున ఫార్మ



ఉద్యమంలో భగస్వాములై మీరు భయపడకండి మేము వున్నాము మాకు ఓట్లు వేసి గెలియించండి ఫార్మ రద్దు చేసి తిరిగి మీ భూములు మీకు ఇస్తామని చెప్పి రైతులను నమ్మించి మాయమాటలు చెప్పి ఓడ దాటాక ఓడ మల్లన్న ఓడ దాటగానే బోడి మల్లన్న అన్నట్లు ఎన్నికల ముందు ఒకమాట ఎన్నికల్లో గెలిచాక ఒక మాట అన్నచందంగా మాట మార్చి ఫార్మ సిటీ ఉంటుంది రద్దు చేయడం లేదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రకటించారు. నేను ఏమి తక్కువ అన్నట్లు ఫ్యూచర్ సిటీ పేరుతో బలవంతంగా భూసేకరణ చేస్తుంది కాగ్రెస్ ప్రభుత్వం . ఫార్మ భూమి విషయంలో ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టు కోవాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యజంలో మేడి పల్లి కుర్మిద్ద గ్రామాలల్లో భూ సదస్సులు పెట్టి రైతుల అభిప్రాయం మెరాకు పాదయాత్ర చేయాలనీ నిర్ణయం చేసి కర పత్రాలు వేసి జీపు జాత పెట్టి వారం రోజులు ప్రచారం చేయడం జరిగింది క్రీడాల పేరుతో ప్రభుత్వం ఫోలిసులు కావాల్సుకొని పాదయాత్ర అనుమితి ని రిజెక్ట్ చేయడం జరిగింది సీపీఎం పార్టీ అలిండియా మహాసభలు ఉన్నందున తాత్కాలిక అంతరాయం పడింది త్వరలో ఎన్ని అడ్డంకులు వచ్చిన పాదయాత్ర కొనసాగుతుంది రైతులు అధైర్య పడకుండా దైర్యంగా వుండి ఫార్మ కు వ్యతిరేకంగా జరిగే పోరులో కలిసి రావాలని పిలుపు నివ్వడం జరిగింది ఈ కార్యక్రంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏ జంగయ్య మండల కమిటీ సభ్యులు జాంగిర్ శాఖ కార్యదర్శులు ఏ యాదయ్య భూషణ్ పెంటయ్య ఫార్మ ఉద్యమ నాయకులు జి యాదయ్య ఏ శ్రీకాంత్ రాజు జె యాదయ్య జి శ్రీకాంత్ ఎం యాదమ్మ ఏ యాదమ్మ బి రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# స్వర్గీయ మాజీ ఉప ప్రధాని 118 వ జయంతి ఉత్సవాలు

## మంథని కాంగ్రేస్ పార్టీ నాయకులు

## 30 ఏండ్లు కేంద్ర మంత్రిగా పనిచేశారు

## 1980 లో సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొన్నారు.

మంథని, ఏప్రిల్-05 (నేటి శుభోదయ దినపత్రిక): మంథని పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు "బాబు జగ్జీవన్ రామ్ జయంతి" కార్యక్రమాన్ని ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, మంథని ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ.... బాబూ జగ్జీవన్ రామ్ ఐదు దశాబ్దాల రాజకీయ జీవితం దళితుల హక్కుల కోసం పోరాడిన యోధుడు కుల వివక్ష వ్యతిరేక పోరాటంలో అంబేద్కర్ సరిసమానడు ఆయనే బాబూ జగ్జీవన్ రామ్. 1908 ఏప్రిల్ 5వ





డీహార్ లోని చాంద్వాలో జన్మించారాని, స్కూలు స్థాయిలోనే.. దళికంగా వివక్షను ఎదుర్కొన్నారు అని అన్నారు.జీవితాన్ని దళితుల హక్కుల కోసమే అంకితం చేశారు. విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో సామాజిక ఉద్యమాల్లో పనిచేశారనీ కొనియాడారు. స్వాతంత్య సమరయోధుడిగా. పార్లమెంటరీ సెక్రటరీ స్థాయి, దేశ ఉప ప్రధాని వరకు అనేక పదవులు నిర్వహించారు. మూడు దశాబ్దాలకు పైగా కేంద్ర మంత్రివర్గంలో కొనసాగాడు. అణగారిన కులాలకు ఓటు హక్కు కోసం, కనీస వేతన చట్టం అమలు కోసం ఆయన కృషి చేశారు. విద్యార్థి దశనుంచే గాంధీజీ అహింసా మార్గాన్ని అనుసరించారు. జగ్జీవన్ రామ్ 1980లో సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యానికి ముందు ఏర్పడిని నెహ్రూ ప్రభుత్వంలో యంగెస్ట్ మినిస్టర్ గా ఉన్నారు. తర్వాత తొలి కేబినెట్ లో లేబర్ మినిస్టర్ గా పనిచేశారు. మొరార్జీ దేశాయ్ హయాంలో ఉపప్రధానిగా పనిచేశారు. తొలి దళిత ఉప ప్రధానిగా రికార్డు సృష్టించారు. 1936 నుంచి 1986 వరకు పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగి వరల్డ్ రికార్డ్ క్రియేట్ చేశారు. 30 ఏళ్ల పాటు కేంద్ర మంత్రిగా పనిచేయడం కూడా ఒక రికార్డ్ ఎన్ని పదవులు అలంకరించినాకొక ప్రధాని పీఠాన్ని ఎక్కాలన్న ఆయన కళ కళగానే మిగిలిపోయింది. 50ఏళ్లకుపైగా రాజకీయ జీవితం లో మచ్చలేని నాయకుడుగా పేరున్న ఆయననే రాజకీయ నాయకులకు ఆదర్శం. నిర్ణయాల్లో పరిపక్వత, కష్టాల్లో మొక్కవోని ధైర్యం, చర్చల్లో మేధావితనం వంటి లక్షణాలే జగ్జీవన్ రాంను విలక్షణ నాయకుణ్ణి చేశాయి. ప్రత్యర్థులతో సైతం ఆకట్టుకోగల రాజక్షత తర్వం, విషయ పరిజ్ఞానం ఆయన సొంతం, దళితులు జనజీవన స్రవంతికి దూరం కావడానికి ఇష్టపడని జగ్జీవన్ రామ్ సమానత్వం కోసం చివరి వరకు పోరాడిన యోధుడుగా చరిత్రలో నిలిచిపోయారనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,సీనియర్ కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు,మహిళ నాయకులు మాజీ జడ్పిటిసి మూల సరోజన, మున్సిపల్ మాజీ చైర్మన్ పెంద్రు రమ , కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ రమాదేవి శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలిపిన మల్లె బోయిన



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు) : కనిగిరి ఏఎంసీ చైర్మన్ గా టిడిపి యువ నాయకులు, ట్రబుల్ షూటర్ యారవ శ్రీనివాసులు సతీమణి యారవ రమాదేవి ని డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనలతో రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా పామూరు పట్టణంలో టిడిపి నాయకులు, యారవ అభిమానులు టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పామూరు మండలం తిరగలదిన్నె టిడిపి సీనియర్ నాయకులు మల్లె బోయిన బాల బ్రహ్మయ్య, మల్లెబోయిన గురుబ్రహ్మయ్య లు యారవ శ్రీనివాసులు దంపతులను ఫోన్ ద్వారా అభినందించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది

## ప్రకృతి వ్యవసాయంలో నవధాన్యాల సాగు



పులిచెర్ల,ఏప్రిల్ 05 ,(నేటి శుభోదయ):- మండలంలోని వెంకట దసరపల్లి పంచాయతీలో శనివారం సంఘం సభ్యులకి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయంలో నవధాన్యాల సాగు గురించి సంఘ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీసీ తేజావతి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల భూమిలో పోషక విలువలు పెరుగుతుందని, భూమి ఆరోగ్య వంతంగా ఉంటూ మంచి ఆహారం లభిస్తుందని అన్నారు. మాస్టర్ ట్రైనర్ రమేష్ మాట్లాడుతూ మరింతమంది ప్రకృతి వ్యవసాయంపై మక్కువ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మునిచంద్ర,రామచంద్ర,చంద్రయ్య రెడ్డి, వాణి రైతులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



పులిచెర్ల,ఏప్రిల్ 05 ,(నేటి శుభోదయ):- రొంపిచర్లలో ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రొంపిచర్ల పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై సుబ్బారెడ్డి, రొంపిచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఇబ్రహీం ఖాన్ ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జరుపుకున్నారు. రొంపిచర్ల ఆర్టీసీ బస్టాండ్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగజ్జీవన్ రామ్ బాల్యం, విద్యాభ్యాసం, ఆయన చేపట్టిన పదవులు గురించి విద్యావేత్త డాక్టర్ రఘునాథ్ ప్రసంగించారు. వేడుకల్లో పాల ఏకిరి సంఘం నాయకులు బంగారు నారాయణస్వామి, మాదిగల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండపల్లి సుభాష్ ,చర్మకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సద్దల హరిప్రసాద్, ఎస్సీ ఎస్టీ రైట్స్ కౌన్సిల్ పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షుడు బండపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి కావాలని ఇబ్రహీంపట్నం లక్ష్మీ నరసింహస్వామి దేవలయంలో

### ప్రత్యేక పూజలు చేసిన ఇబ్రహీంపట్నంనియోజక వర్గం మహిళా కాంగ్రెస్ నేతలు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 5 (నేటి శుభోదయ): ఇబ్రహీంపట్నం.స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి కావా లని. ఇబ్రహీంపట్నం నియోజకవ ర్గం.మహిళ. కాంగ్రెస్ అధ్యక్షురాలు లకుమాల కల్పన. ఇబ్రహీంపట్నం ఎ బ్లాక్ మహిళాకాంగ్రెస్ అధ్యక్షు రాలు.దుసారి. లావణ్య బాల శివు డు.గౌడ్ ఆధ్వర్యంలో ఇబ్రహీంప ట్నం.లక్ష్మీ నరసింహస్వామి. దేవాలయం లో ప్రత్యేక పూజలు చేసిన మహిళా కాంగ్రెస్‌పార్టీనేతలుఈ సందర్భంగామాట్లా డుతూ.అలుపెరగని గొప్ప నాయకుడు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించే ఆపద్బాంధవుడు మా ప్రియతమా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు ఈలాంటి నాయ కుడు.మంత్రి.అయితే ఇబ్రహీం పట్నం. నియోజక వర్గం పూర్తి స్తాయిలో అభివృద్ధి కావటమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తాడు అన్నారు. ఈ కార్యక్రమంలో మొర.నాగరాణి.భర్త జ్యోతి. శ్రీ లేఖ.పల్లవి.ప్రవంతి.తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంలోనే బీసీలకు అధిక ప్రాధాన్యత



పులిచెర్ల,ఏప్రిల్ 05 ,(నేటి శుభోదయ):- తెలుగుదేశం పార్టీ లోనే బీసీలకు అధిక ప్రాధాన్యత కలుగుతున్నదని పులిచెర్ల మండలం కమ్మపల్లి పంచాయతీ గంటావారిపల్లికి చెందిన టిడిపి నాయకులు సునకంటి సుధాకర్ యాదవ్ అన్నారు. రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులై బాధ్యతలు చేపట్టిన నరసింహ యాదవ్ సారథ్యంలో యాదవుల సంక్షేమం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. నరసింహ యాదవ్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## సమాజంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర



పులిచెర్ల,ఏప్రిల్ 05 ,(నేటి శుభోదయ):- సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులది కీలకపాత్ర అని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేర్ పట్టణంలోని మదనపల్లి రోడ్డు లో గల ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో శనివారం పెద్దపంజాణి, కొలత్తూరు ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు వీ.కే.నగేష్ పదవి విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రభుత్వాల ఏర్పాటులో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైందన్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పాటులోనూ ఉపాధ్యాయులు చేసిన కృషిని ఆయన కొనియాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం అన్ని రకాల తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులకు ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వానికి విన్నవించి సహకరిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన నగేష్ ను సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నూతన విద్యా విధానంతో ఎదురవుతున్న సమస్యలపై పలువురు ఉపాధ్యాయులు ఆయనకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు గురురాజారావు, తులసినాథం నాయుడు, సోమచంద్రారెడ్డి,ప్రభాకర్ రెడ్డి, ప్రసన్న కుమార్ లతో పాటు టిడిపి నాయకులు సోమశేఖర్ గౌడ్, కుట్టి, గిరిబాబు ఖాజా, మదన్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం



గండేపల్లి ఏప్రిల్ 05, నేటి శుభోదయ): స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదా యకమని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని గండేపల్లి ఎస్ శివనాగబాబు కొనియాడారు. శనివారం తాళ్లూరు ఎస్సి (మాదిగ) పేటలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రావ్ చిత్రమటానికి పూలమాలవేసి గండేపల్లిఎస్ ఐ శివనాగబాబు నివాళులర్పించారు. అనంతరం ఎస్ ఐ మాట్లాడుతూ అత్యంత పేదరి కంలో జన్మించిన బాబూజీ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని ఆయన పేర్కొన్నారు. జాతీయోద్య మంలో పాల్గొన్న బాబూజీ రాజ్యాంగ పరి షత్ సభ్యుడిగా సేవలందించారని, స్వాతం త్ర్యానంతరం తొలి ప్రధానమంత్రి జవహ ర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. కార్మిక పక్షపాతిగా గుర్తింపు పొందిన బాబూజీ రెండు దఫాలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా సేవలు అందించారని కలెక్టర్ తెలిపారు. దేశవ్యాప్తంగా కరవు తాండవిస్తున్నప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం విజయవంతంలో కీలక పాత్ర పోషించారని, రైల్వే, జాతీయ రవాణా శాఖ మంత్రిగా బాబూజీ తనదైన ముద్ర వేశారని, అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు బాబూజీ పోరాడారని, దళితుల అభ్యున్న తికి ఎంతగానో పాటుపడ్డారని ఎస్ ఐ పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రావు జీవితాన్ని ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలని ఎస్ ఐ శివనాగబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లురు ఎస్సి (మాదిగ)పేటలో,పెద్దలు,పిల్లలు పార్టీ నాయకులు పాల్గొన్నారు

## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమాన

### బహిరంగ ప్రదేశాలలో చెత్త వేసే ప్రాంతాల్లో హెచ్చరికల బోర్డులు ఏర్పాట్లు చేసిన పంచాయతీ శాఖ




**(నేటి శుభోదయ):** 5 ఏప్రిల్ పల్నాడు జిల్లా కారంపూడి: బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ఈఓపిఆర్డి ఇంచార్జ్ కసిన్య నాయక్ అన్నారు. కారంపూడి పట్టణంలో బహిరంగ చెత్త వేసే ప్రదేశాలలో శనివారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చెత్తను బయట వేయకుండా, ఇంటింటికీ వచ్చే స్వచ్ఛ ట్రాక్టర్ లో వ్యర్థాలు వేయాలని సూచించారు . అయితే కొన్ని చోట్ల ఇష్టారీతిలో రోడ్లపై చెత్త వేస్తున్నారు. ఇలా తరచూ చెత్త వేసే ప్రాంతాలను గుర్తించి అక్కడ సీసీ కెమెరాలు, హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. పరిసర ప్రాంతాల్లో చెత్త వేస్తే 500 రూపాయలు జరిమనా విధించడం జరుగుతుంది తెలిపారు. పట్టణ ప్రజలు వారి నివాసం ఉంటే పరిసర ప్రాంతాలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. కావున పట్టణ ప్రజలు పంచాయతీ వారికి సహకరించి చెత్తను రోడ్డుపై వేయకుండా వారి వీధుల్లోకి వచ్చే ట్రాక్టర్ లలో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కంప్యూటర్ ఆపరేటర్ కూరకుల. వెంకటేష్ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసిన రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీజ్యోతి బీమ్ భరత్





శంకర్‌పల్లి **(నేటి శుభోదయ):** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శనివారం రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీజ్యోతిభీమ్ భరత్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీజ్యోతి మాట్లాడుతూ జిల్లా పరిధిలో కాంగ్రెస్ విభాగాన్ని మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే సూచించినట్టు పేర్కొన్నారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శ్రీజ్యోతి అన్నారు. అనంతరం ఎమ్మెల్యే, మహిళ ప్రెసిడెంట్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తో సమావేశమైన పామూరు మండల టిడిపి నాయకులు



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తో యారవ శ్రీనివాసులతో కలిసి ప్రత్యేక సమావేశమైన పామూరు మండల,పట్టణ టిడిపి నాయకులు. ఈ సందర్భంగా కనిగిరి ఏఎంసి చైర్మన్ గా తన శ్రీమతి యారవ రమాదేవిని ఎన్నిక చేసినందుకు డాక్టర్ ఉగ్ర కు ధన్యవాదాలు తెలిపిన టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ దర్శి రాము, తెలుగు యువత అధ్యక్షులు తడికమళ్ళ సుబ్బారావు, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, పాలపర్తి రమణయ్య, అబ్బా రెడ్డి రాజా, కత్తర్ రఫీ, వై అస్లీమ్, ఆర్ఆర్ రఫీ, ముప్పసాని గణేష్, కావేరి రసూల్ తదితరులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇళ్ల సహకారం కాంగ్రెస్ పార్టీ తోటి సాధ్యం

### పోమాలపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇల్లు పరిశీలన

### ప్రజా పాలనలో అభివృద్ధి పనులు వేగవంతం



కేశంపేట(నేటి శుభోదయ): ప్రజా ప్రభుత్వంలో పైలట్ ప్రాజెక్టు కింద నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా గౌరవ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో పోమల్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళు నిర్మాణం కొనసాగుతుంది గ్రామ అభివృద్ధి లో భాగంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనులను కేశంపేట మండల కాంగ్రెస్ నాయకులు పనులను పరిశీలించారు. కేశంపేట మండల కేంద్రంలోని పోమలపల్లి గ్రామంలో పైలట్ ప్రాజెక్టు కింద నిర్మిస్తున్న 36 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని కేశంపేట మండల నాయకులు పరిశీలించారు.గ్రామంలో 36 ఇందిరమ్మ ఇండ్లకు 16ఇండ్లు భిస్మెంట్ లెవెల్ మొదటి విడత పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఇండ్లు ఇస్తున్న ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్కు జీవితాంతం రుణపడి ఉంటామని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తెలియజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో కేశంపేట్ మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదని అన్నారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో మాయమాటలు చెప్పి, రెండుసార్లు ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేయడమే కాక నేడు ఇండ్ల నిర్మాణాలకు ఆర్థిక సహాయం చేస్తుంది అన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేశంపేట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గూడ వీరేశం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్, వ్యవసాయ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, యువజన అధ్యక్షులు రమేష్,గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణయ్య,మండల కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి,సురేష్ రెడ్డి,పల్లె ఆనంద్,శ్రావణ్ రెడ్డి, పెంటయ్య, భిసక రుణాకర్ రెడ్డి,పర్వతాలు,రాములు,మల్లేష్,శ్రీశైలం,రాజేందర్ రెడ్డి, హరిశ్వర్ రెడ్డి,రాజేందర్,చంద్ర రెడ్డి,మల్లేష్, తిరుమలయ్య,చెన్నయ్య, కృష్ణయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువకులు



కేశంపేట(నేటి శుభోదయ): రక్తదానం ప్రాణదానంతో సమానమని యువసత్త యూత్ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్ అన్నారు.బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో బైర్ఖాన్ పల్లి యువకులు విజయ్ కుమార్, బి శివకుమార్, బి అశోక్ ,కే వెంకటేష్ రక్త దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేష్,బాలు, నరసింహ, కోడూరు రాముల, రమేష్, శ్రీకాంత్ లతో పాటు పాల్గొన్నారు.

## జల్ పల్లి లో బాబు జగజీవన్ రావు జయంతి వేడుకలు








జల్ పల్లి ప్రతినిధి.ఏఫ్రిల్5(నేటి శుభోదయ): జలపల్లి మున్సిపాలిటీలోని 16 వార్డులో నిర్వహించిన బాబు జగ్జీవన్ రావ్ జయంతిని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహనీయుడికి ఘనంగా నివాళు లు అర్పించారు.అనంతరం భారత అఖిల కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమం మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు శనివారం జల్ పల్లి 16వ వార్డు బాబు జగ్జీవన్ రావ్ అంబేద్కర్ గార్ల విగ్రహాల వద్ద నుంచి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ మెంబర్ దేవ భాస్కర్ రెడ్డి, సానం శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. జల్ పల్లి మున్సిపాలిటీ కోఆర్డినేటర్ షేక్ జాంగిర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు పాదయాత్రగా బయలుదేరి ఇంటింటికి వెళ్లి ప్రజల్ని చైతన్యవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు హైమద్ బాం యూసుఫ్ ఖాద్రి జలపల్లి మున్సిపాలిటీ 16వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎంజాల శ్రీనివాస్ అదేవిధంగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ షేక్ జహీరుద్దీన్ బాలాపూర్ మండల్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ నవాజ్ జల్ పల్లి మున్సిపాలిటీ పదోవ వార్డు సీనియర్ నాయకులు చింతకింది నవీన్ గౌడ్,మహేందర్ గౌడ్, మరియు గ్రామ ప్రజలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.









## ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న -కొలిపర్తి, పందిటి



నేటి శుభోదయం (ఏపీ బ్యూరో చంద్ర) (విజయవాడ/ కనిగిరి ): రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ అధ్యక్షతన విజయవాడలో జరిగిన ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర మంత్రివర్యులు టీజీ భరత్, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య, కర్నూలు కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య యువజన విభాగం అధ్యక్షులు కొలపర్తి మారుతి కుమార్, కనిగిరి నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు, ఆర్యవైశ్య ప్రముఖులు పందిటి హరీష్ లు పాల్గొన్నారు. సందర్భంగా పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆర్యవైశు ్యల అభివృద్ధికి కట్టుబడి ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సోమిశెట్టి లక్ష్మీనారాయణ, మొగులూరు మధు, సోమిశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు



## బాబు జగ్జీవన్ రామ్ గారి 117 వ జయంతి వేడుకలు



విస్సన్నపేట నేటిశుభోదయ(ప్రతినిధి కమలాకర్): స్వాతంత్ర్య సమర యోధుడు,సంఘ సంస్కర్త.రాజకీయవేత్త.వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి,భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలను తిరువూరు పట్టణం మదిర రోడ్డులో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మరియు ఏ కొండూరు మండలంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అలాగే కంభంపాడులో మరియు విస్సన్నపేట మండలం విసన్నపేట పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు జనసేన బిజెపి నాయకులు,కార్యకర్తలు మరియు ప్రజల మధ్య జగజ్జీవన్ రావ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వక్తలు రాష్ట్ర ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శ్రీ శావల దేవదత్ మరియు తిరువూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ మనుబోలు శ్రీనివాసరావు తిరువూరు నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జ్ పోలే శాంతి మరియు కూటమి పెద్దలు నాయకులు బాబు జగ్జీవన్ రామ్ సంస్కరణలను వారు తీసుకొచ్చిన విప్లవాలను వారి పోరాట ప్రతిమను ప్రజలకు వివరించడం జరిగింది. తదనంతరం విజయవాడ పార్లమెంట్ సభ్యులు డైనమిక్ లీడర్ కేశినేని శివనాథ్ చిన్ని గారి సూచనల మేరకు కూటమి ప్రభుత్వ సీనియర్ దళిత నాయకులను సన్మానించి వారికి స్వీట్ బ్యాక్ ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు,అభిమానులు సానుభూతిపరులు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళి అర్పించారు.

## రాజేంద్రనగర్‌లో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ తరగతులు




రాజేంద్రనగర్ ప్రతినిధి.ఏప్రిల్ 5(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ సేవా భారతి (కిషోరి వికాస్ యోజన) ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం పద్మశాలి పురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి మరియు ఇంటర్ విద్యార్థుల కోసం ప్రత్యేక కెరీర్ గైడెన్స్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ అకౌంట్ మేనేజర్, ప్రభుత్వ ఉద్యోగి మరియు అనుభవజ్ఞుడైన చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు విలువైన సూచనలు, సలహాలు అందించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు ఈ తరగతులకు హాజరై కెరీర్ అవకాశాలు, చదువు యొక్క ప్రాముఖ్యత, ప్రభుత్వ ఉద్యోగాలు మరియు నైపుణ్యాల అభివృద్ధి వంటి అంశాలపై అవగాహన పెంచుకున్నారు. చంద్రశేఖర్ తన ప్రసంగంలో విద్యార్థులకు వివిధ కెరీర్ మార్గాలను వివరించడంతో పాటు, వారి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం యొక్క ఆవశ్యకతను నొక్కి చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సేవా భారతి కార్యదర్శి జయప్రద దేవి మాట్లాడుతూ, విద్యార్థులకు సరైన సమయంలో కెరీర్ గైడెన్స్ ఇవ్వడం వల్ల వారు తమ లక్ష్యాలను చేరుకోవడానికి సరైన మార్గాన్ని ఎంచుకోగలరని అన్నారు. కిషోరి వికాస్ యోజన ముఖ్య కార్యదర్శి మధుకర్ మాట్లాడుతూ, ఇలాంటి తరగతులు విద్యార్థులకు స్ఫూర్తినివ్వడమే కాకుండా, వారి భవిష్యత్తుకు సరైన దిశానిర్దేశం చేస్తాయని తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మానవ సేవే మాధవ సేవా చైర్మెన్ ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ, యువతకు సరైన మార్గదర్శనం అందించడం ద్వారా వారి అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి సమన్వయకర్త ఐ. లక్ష్మి, మానవ సేవే మాధవ సేవా డివిజనల్ డైరెక్టర్లు కొంపల్లి జగదీష్, హేమలత, స్వప్న మరియు ఇతర స్థానిక నిర్వాహకులు పాల్గొన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.



## ప్రతి విద్యార్థులో ఓ శాస్త్రవేత్త దాగి ఉన్నాడు

### రవిస్ బ్రిలియంట్ స్కూల్ లో ఏర్పాటు చేసిన స్పేస్ ఎక్స్ పో ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.




రాజేంద్రనగర్:**(నేటి శుభోదయ):** ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న శాస్త్రవేత్తను వెలికి తీయడానికి 'స్పేస్ ఎక్స్ పో' దోహదం చేస్తుందని రాజేంద్రనగర్ శాసన సభ్యుడు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం ప్రపంచంతో పోటి పడుతుందని, ఆ సంస్థ నేతృత్వంలోని జాతీయ రిమోట్ సెన్సింగ్ సెంటర్ సహకారంతో విద్యార్థులకు అంతరిక్ష పరిశోధనలు ఎలా ఉంటాయో కళ్లకు కట్టడం అభినందనీయమన్నారు. శనివారం కాటేదాన్ శాంతి నగర్ లోని రవిస్ బ్రిలియంట్ స్కూల్ ఆవరణలో జాతీయ రిమోట్ సెన్సింగ్ సెంటర్,కెఐ ల్యాబ్ సహకారంతో ఏర్పాటు చేసిన స్పెస్ ఎక్స్ పోను ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేంట్ పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షుడు ఎస్.ఎన్. రెడ్డి, రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు ప్రభాకరాచారి, పాఠశాల వ్యవస్థాపక డైరెక్టర్ ఎస్.ఆర్. కస్తూరి బాయ్, కరస్పాండెంట్ ఎస్.ఆర్. రజినీకాంత్ తదితరులతో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బివిఎస్ఎల్వీ-1,2,3,4, ఉపగ్రహాలను ఇస్రో విజయవంతంగా ప్రయోగించిదన్నారు. ఆ సంస్థ తయారు చేసిన పలు శాటిలైట్లు దేశానికి ఎంతో ఉపకరిస్తున్నాయన్నారు. చంద్రయాన్ వంటి ప్రయోగం ఇస్రో విజయంతం చేయడం మనందరికి తెలిసిందేనని గుర్తు చేశారు. చంద్రుడు ఎలా ఉంటాడు. అక్కడికి పంపే ఉపగ్రహాల తీరుతెన్నులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ప్రదర్శనలో ఉంచిన నమూనలు ఆలోచింప జేస్తున్నాయని చెప్పారు. అంతకు ముందు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేంట్ పాఠశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎన్. రెడ్డి, రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు ప్రభాకరాచారి మాట్లాడుతూ బడ్జెట్ పాఠశాలల్లో విద్యార్థులను అన్ని విధాల చైతన్య పరుస్తు విద్యాబోధనలు జరుగుతాయని గుర్తు చేశారు. ఒక సైన్స్ ప్రయోగం చేయాలంటే ఏవిధమైన పరికరాలు సిద్ధం చేసుకోవాలో, వాటి ద్వారా కలిగే ప్రయోజనాలు ఏమిటో ఈ స్పెస్ ఎక్స్ పో విద్యార్థుల మెదళ్ళలో నాటుకు పోయోలా రవిస్ బ్రిలియంట్ స్కూల్ నిర్వాహకులు కృషి చేయడం అభినందనీయమన్నారు.



## నేడు రామాలయాల్లో శ్రీరామనవమి వేడుకలు



పులిచెర్ల,ఏప్రిల్ 05 ,(నేటి శుభోదయ):- పులిచెర్ల మండలంలో ఆదివారం జరుగు శ్రీరామనవమి వేడుకలకు రామాలయాలు అందంగా ముస్తాబయ్యాయి ఊరూరా.. వాడవాడలా రామ మందిరాలు.. సీతారాముల పెళ్లి పందిళ్లు.. పట్టాభిరాముని కొలువులు. ఈ దేశమంతటా పరుచుకున్న రామ సంస్కృతి.... రామ నామం మనకి మంత్రం, రామ రూపం మనకి పుణ్యమూర్తి... రామ కథ మనకి నిత్య పారాయణం.. రామ. అంటే రమణీయమైనవాడు. రూపం.. నామం.. గుణ సమూహం. చరిత్ర మహిమ తత్వం అన్ని రమణియాలే.. ఈ రమణి యాల సమూహార స్వరూపుడైన సకల గునాభి రాముని నిత్యం తలిచే వారి మనసు రమణీయం. మనుగడ రమణీయం... శ్రీరామ జయరామ... జయ జయ రామ.

## బాబు జగ్జీవన్ రామ్ రాజకీయ జీవితం నేటి తరాలకు ఆదర్శం కావాలి



కేశంపేట(నేటి శుభోదయ): వ్యక్తిగత స్వార్థం కోసం చేసే రాజకీయాలు ఎప్పటికైనా ముప్పేనని,సమాజ అభివృద్ధే రాజకీయల లక్ష్యం కావాలని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ రాజకీయ జీవితం నేటి తరాలకు ఆదర్శం కావాలని కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగిళ్ల భాస్కర్ అన్నారు.కేశంపేట్ మండల కేంద్రంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ..స్వాతంత్ర సమరయోధులు, సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల వారి హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన రాజకీయ సామాజిక విప్లవ యోధుడని, దేశంలో సామాజిక న్యాయం, కుల రహిత సమాజం కోసం ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు.సమాజంలో అసమానతలు రూపుమాపేందుకు బాబాసాహెబ్ అంబేద్కర్ తో కలిసి ఒక కట్టుదిట్టమైన రాజ్యాంగాన్ని రూపొందించారని గుర్తు చేశారు.సమాజంలో ఎటువంటి అన్యాయం జరిగినా బాబు జగ్జీవన్ రామ్ ఎదిరించే వాడని అన్నారు.ఇటువంటి మహా నాయకుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు వారి అడుగుజాడల్లో ముందుకు సాగాలని కోరారు.అంతటి మహా వ్యక్తులు దేశ భవిష్యత్తు కోసం రాజ్యాంగ ని రచించిన నేడు స్వార్థ రాజకీయాల కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న రాజ్యాంగ సవరణలతో పేద మధ్యతరగతి వారికి అన్యాయం చేసేలా కేంద్ర ప్రభుత్వం చూస్తుందని తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కుల విభజన బీసీ కులగన కార్యక్రమం చేపట్టి దేశంలోనే మొట్టమొదటిగా ఎస్సీ వర్గీకరణ చేపట్టిన రాష్ట్రంగా ఏర్పడడం జరిగింది.నేడు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నియంత పాలనతో దేశ రాజ్యాంగం ప్రమాదంలో పడిందని తెలియజేశారు.దేశ రాజ్యాంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం విధేయతతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్గే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాల ద్వారా రాజ్యాంగాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ మండల కమిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు భాస్కర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గూడ వీరేశం, బ్లాక్ అధ్యక్షులు జగదీశ్వర్, వ్యవసాయ కమిటీ డైరెక్టర్ రెడ్డి ,భాస్కర్ గౌడ్ ,యువజన కాంగ్రెస్ నాయకులు హనుమగల రమేష్,ఎస్ సి సెల్ అధ్యక్షులు భాస్కర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, బీసా కరుణాకర్ రెడ్డి ,సురేష్ రెడ్డి,పర్వతాలు, బీసి సెల్ అధ్యక్షులు రావుల పెంటయ్య ,కోడూరు రాములు , మరియు ఎస్సీ సెల్ అధ్యక్షులు రూప్ల నాయక్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గిరి యాదవ్, తుమ్మల గోపాల్,గ్యార సురేష్ మహిళా నాయకురాలు, గుండె రాణి, నర్సమ్మ, చెన్నమ్మ,నాగేష్, పవన్ కుమార్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,నరసింహ,రాజేందర్ చారి,పవన్,సురేష్,లింగం, అంజయ్య, హరీశ్వర్ ముత్యాలు,జంగయ్య, మల్లేష్, పాల్గొన్నారు

## రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

శంషాబాద్, రాజేంద్రనగర్, గండిపేట, ప్రతినిధి.ఏప్రిల్5(నేటి శుభోదయ): స్వాతంత్ర సమరయోధులు, మాజీ ఉప ప్రధాని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, రాజకీయవేత, గౌరవనీయులు, పూజ్యులు,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 117వ జయంతి వేడుకలు నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా అంగరంగ వైభావంగా నిర్వహించారు. సందర్భంగా నార్సింగి మున్సిపాలిటీ, మణికొండ, శంషాబాద్, రాజేంద్రనగర్ బుద్వెల్, ఆరంఘర్ చౌరస్థలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆయన విగ్రహాలకు నివాళు లర్పించారు. నార్సింగి పరిధిలోని ఎస్సీ కాలనీ లోని ఆయన





విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు..... పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. బీహార్లోని



వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడు. అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలని ఆయన సేవలను కొనియాడరు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, గండిపేట్ మండల్ పార్టీ ప్రెసిడెంట్ అశోక్ యాదవ్ ,గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, నాయకులు సభ్యులు మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు... ఆరంఘర్ చౌరస్థలో.... రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అరాంఘర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో నిర్వహించిన జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు అంగరంగ వైభావంగా ఉత్సవాలా కమిటీ ఆధ్వర్యంలో మహనీయుడి విగ్రహానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ శాసన మండలి చైర్మన్ కె స్వామి గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ రాజేంద్రనగర్ ఇంచార్జ్ పి కార్తిక్ రెడ్డి, సర్కిల్ పరిధిలోని ఐదు ఐదు డివిజన్ల కార్పొరేటర్లు తోకల శ్రీనివాస్ రెడ్డి, పొడవు అర్చన జయప్రకాష్, సంగీత గౌరీ శంకర్, ఉత్సవాల కమిటీ సభ్యులతో పాటు కుల సంఘ నేతలు పలువురు పలు పార్టీల చెందిన సీనియర్ పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అరాంఘర్ ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు రాచమల్ల చిట్టిబాబు సమక్షంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు దేశ ఉప ప్రధాని స్వాతంత్ర సమరయోధునిగా బాబు జగ్జీవన్ రామ్ భారతదేశానికి అందించిన సేవలను పలువురు









చౌరస్తాలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నేతలంతా పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభా కార్యక్రమంలో వీరు పాల్గొని మహనీయుని సేవలను కొనియాడారు. దేశ ఉప ప్రధానిగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలను నేతలంతా తమదైన శైలిలో ఆయనను ప్రత్యేకంగా కొనియాడారు. ఆయన బాటలో ప్రతి భారతీయుడు నడవాలని పలువురు పిలుపునిచ్చారు. శంషాబాద్ లో....... శంషాబాద్ మున్సిపాలిటీ మండల పరిధిలో నాయకులు ప్రజలు బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నేతలు ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల దాస్, సల్వేంద్రి వెంకట్ రెడ్డి, చిన్న గండు రాజేందర్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ కె సుష్మా మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్,కో ఆప్షన్ సభ్యులు కవితా ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు సంజయ్ కుమార్ యాదవ్, గీత సిద్దేశ్వర్, ఆయిల్ కుమార్, అజయ్ కుమార్, స్రవంతి శ్రీకాంత్ రెడ్డి, జాంగిర్ ఖాన్, దూడల వెంకటేష్ గౌడ్, రాచమల్ల రమేష్, పలు పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శంషాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా ఈ సందర్భంగా నిర్వహించి నివాళులర్పించారు.

## డాక్టర్ ఉగ్ర తో సమావేశమైన దర్శి రాము, తడిక మళ్ళ వెంకట సుబ్బారావు



**నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తో ప్రత్యేక సమావేశమైన కనిగిరి మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ దర్శి రాము, తెలుగు యువత కనిగిరి అధ్యక్షులు తడికమళ్ళ వెంకట సుబ్బారావు. ఈ సందర్భంగా దర్శి రాము మాట్లాడుతూ రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమం భారీ స్థాయిలో విజయవంతం చేసినందుకు డాక్టర్ ఉగ్ర ను స్థానిక టిడిపి నాయకులతో కలిసి అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు**

## ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునికీ సన్మానం

### ఐటి మంత్రి డి. శ్రీధర్ బాబు



మంథని, ఏప్రిల్ -05 (నేటి శుభోదయ): మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్ లో శుక్రవారం మంథని పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన ఎల్లంకి వంశీ ని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. ఈ కార్యక్రమం లో కొత్త శ్రీనివాస్, ఓల్లాల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైశ్య సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఉగ్రను యారవతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన పిడుగు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన పామూరు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పిడుగు శ్రీనివాసులు.ఈ సందర్భంగా పిడుగు మాట్లాడుతూ రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమం భారీ స్థాయిలో విజయవంతం కావడం, నేడు శ్రీరామనవమి పండుగ సందర్భంగా డాక్టర్ ఉగ్ర శుభాకాంక్షలు తెలిపినట్లు అన్నారు.

## కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ రమాదేవి శ్రీనివాసులకు

### శుభాకాంక్షలు తెలిపిన మెంటా నరసింహారావు





నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు) : కనిగిరి ఏఎంసీ చైర్మన్ గా టిడిపి యువ నాయకులు, ట్రబుల్ షూటర్ యారవ శ్రీనివాసులు సతీమణి యారవ రమాదేవి ని డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనల తో రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా పామూరు పట్టణంలో టిడిపి నాయకులు, యారవ అభిమానులు టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పామూరు పట్టణ టిడిపి యువ నాయకులు ఆర్యవైశ్య ప్రముఖులు మెంటా నరసింహారావు యారవ శ్రీనివాసులు దంపతులను ఫోన్ ద్వారా అభినందించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది

## విఐపి పబ్లిక్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి వంశీకృష్ణ




కేశంపేట(నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామలోని విఐపి పబ్లిక్ స్కూల్లో ఈరోజు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి వంశీకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల యొక్క మార్గదర్శకంలో ఉన్నత స్థాయికి ఎదగాలని చిన్నప్పటి నుంచే తమ యొక్క లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటి వైపు వెళ్లే ప్రయత్నాలు చేయాలని విద్యార్థులు ఇష్టపడి చదివితే తమ అనుకున్న లక్ష్యాలను కచ్చితంగా చేరుకుంటారని అన్నారు. విద్యతో పాటు ఆటపాటలలో ప్రతి ఒక్క విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ నరేష్ స్కూల్ ప్రిన్సిపల్ వెంకటకృష్ణ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## తల్లిదండ్రుల పై అశ్రద్ధ వహించే కుటుంబ సభ్యులకు పలు సూచనలు సూచించిన పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్




నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల పై అశ్రద్ధ చూపుతూ వారిపై సరైన ఆదరణ చూపకుండా, వారికి తిండి, మందుల సౌకర్యం కల్పించకుండా కొందరు వ్యక్తులు రాక్షసంగా ప్రవర్తించడం పట్ల కొంతమంది వృద్ధులు పై సమస్యను తన దృష్టికి తెచ్చారని ఆయన అన్నారు. అటువంటి వారి సమస్యలపై పామూరు పోలీస్ లు వెంటనే స్పందించి, వృద్ధాప్యంలోని తల్లిదండ్రుల ఇబ్బందులను వారి కుటుంబ సభ్యులకు తెలియపరచి, వారికి మంచి జరిగేలా పామూరు పోలీస్ స్టేషన్ లో ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశామని ఆయన అన్నారు... వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు వారు పోలీస్ స్టేషన్ కు రాలేక పోతే కేవలం సమాచారం తెలిపితే చాలు వెంటనే పోలీసులు వారి దగ్గరకు వెళ్లి సమస్యను విని పరిష్కరించేందుకు ఏర్పాట్లు చేశామని ఆయన సూచించారు... ముఖ్యంగా కని, పెంచి, పోషించి, విద్యాబుద్ధులు నేర్పిన తల్లిదండ్రులను దైవాలుగా భావించి వృద్ధాప్య సమయంలో వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని మానవీయ కోణంలో చూడాలని ఆయన సూచించారు

## ఘనంగా జగ్జీవన్ రాం జయంతి




కేశంపేట(నేటి శుభోదయ): స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త రాజకీయవేత్త. జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు.కేశంపేట తాసిల్దార్ కార్యాలయంలో జగ్జీవన్ రాం చిత్రపటం ఏర్పాటు చేసి,పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన బాబు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు చేపట్టడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడని కొనియాడారు.అంటరాని వారికి సమానత్వం కోసం ఆయన కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రూప్లా నాయక్, యాదగిరి చారి, కుమార్, శివ, కోడూరు రాములు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం....

### నివాళులర్పించిన-బార్ అసోసియేషన్




నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా నిజామబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టులో సమావేశ హాల్లో బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు ఈ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని బీహార్ రాష్ట్రంలో అట్టడుగు వర్గాల లో జన్మించి ఉన్నత విద్య అభ్యసించి భారత స్వతంత్ర ఉద్యమం పాల్గొని మొట్టమొదటి భారత ప్రభుత్వంలో చిన్న వయసులోనే క్యాబినెట్ మంత్రిగా చేరి అనేక సంవత్సరాలు కొనసాగి దేశానికి సేవలు అందించాడాని కొనియాడారు అంటరాని వారీగా పరిగణించే సమాజానికి సమానత్వం సాధించినందుకు అనగారిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన శ్రమజీవిగా ఆయన చేసిన సేవలు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో న్యాయవాదులు బంటు వసంత్ కిరణ్ కుమర్ గౌడ్ మాణిక్ రాజ్ ఆశా నారాయణ ఎర్రం విగ్నేష్ భూమేశ్వర్ మేదరిశేఖర్ ఎస్ అశోక్ గోపాల్ రెడ్డి రఘువీర్ చరణ్ నారాయణదాసు రవి రాజ్ తదితరులు పాల్గొన్నారు

## మహోన్నత వ్యక్తి బాబూ జగ్జీవన్ రామ్

### టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్

అమరావతి **(నేటి శుభోదయ):** భారతదేశంలో సేవలు అందించిన మహా వ్యక్తి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ పిలుపునిచ్చారు. అమరావతిలో శనివారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని మంగళగిరిలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాతర్ల రమేష్ మాట్లాడుతూ భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలుందరికి తెలిసేలా కృషి చేయాలని అప్పుడే ఆయనకు నిజమైన ఘన నివాళులు అని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాల గొంతుకగా బాబూ జగ్జీవన్ రామ్ నిలిచారని స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిషర్లకు దీటుగా జవాబు ఇచ్చే ఉద్యమాన్ని ముందుకు నడిపిన మహనీయుడని అన్నారు. భారత పార్లమెంటులో 47 సంవత్సరాల పాటు ఎమ్మెల్యే, మంత్రి, కేంద్రమంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా కూడా బాబూ జగ్జీవన్ రామ్ వ్యవహరించారని అయన తెలిపారు. స్వాతంత్ర్య భారతదేశ మొదటి కార్మికమంత్రిగా పనిచేసి, దేశంలో వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించి, హరితవిప్లవానికి సహాయ సహకారాలు అందించారని అయన తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడుగా పేరు గాంచారని ఆయన కొనియాడారు. పీడిత,తాడిత ప్రజలకు ఆశాజ్యోతిగా బాబూ జగ్జీవన్ రామ్ ఎంతగానో కృషి చేశారని పాతర్ల రమేష్ అన్నారు.

## కాంగ్రెస్ భవన్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి



నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** ఈ రోజు స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ భవన్ నందు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారత దేశానికి స్వతంత్రం తీసుకురావడానికి కీలక పాత్ర పోషించిన వ్యక్తి అని,దేశానికి స్వతంత్రం వచ్చిన తరువాత దేశంలో అణగారిన వర్గాల ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు తీసుకు రావడం జరిగిందని ఆయన అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఎల్లప్పుడూ అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడేవారు .ఆయన చేసిన సేవలు,సంస్కరణలు అందరు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని,దానిలో భాగంగానే అందరం స్వేచ్ఛ,సమానత్వం అనుభవిస్తూ 5 సంవత్సరాలకు ఒక సారి ఎన్నికలు జరిపి ప్రజా ప్రతినిధిని ఎన్నుకుని పరిపాలన సాగిస్తున్నారని ఆయన అన్నారు.కానీ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కించపరుస్తూ అన్ని వ్యవస్థలను నిరుగరుస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు చేస్తుందని,దానిని అణచివేయడానికి రాజ్యాంగాన్ని కాపాడానికి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అందులో భాగంగా ప్రతి గ్రామంలో మన వంతుగా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు కొనసాగుతున్నయని అందులో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ జిల్లా ఉపాధ్యక్షులు మీసాల సుధాకర్ రావు, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్,ప్రొఫెసర్ విద్యా సాగర్,జిల్లా ఓబిసి అధ్యక్షుడు నరేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,లవంగ ప్రమోద్,బొబ్బిలి రామకృష్ణ,ఎస్సి సెల్ వినయ్,ఎస్టి సెల్ సుభాష్ జాదవ్,స్వామి గౌడ్,సంగెం సాయిలు,అపర్ణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా భద్రాద్రి సీతారాముల ఎదుర్కోలు ఉత్సవం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, ఏప్రిల్ 05, (నేటి శుభోదయ), శ్రీ రామనవమికి భద్రాద్రి రామయ్య దేవాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి సన్నిధిలో జరుగుతున్న తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టాల్లో ఒకటైన ఎదుర్కోలు మహోత్సవం శనివారం కన్నుల పండువగా జరిగింది. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన రాముల వారికి సుగుణాల రాశి సీతమ్మకు జరిగే కల్యాణ మహోత్సవానికి ఒక రోజు ముందు జరిగే ఎదుర్కోలు వేడుక ఆద్యంతం వైభవోపేతంగా జరిగింది. ఋత్వికులు వేద మంత్రోచ్ఛారణలు, వేద పండితుల ప్రతి సంభాషణల మధ్య వీనుల విందుగా ఈ పండువ సాగింది. ఆలయ పరిసరాల్లో భక్తుల జయజయధ్వానాలు, శ్రీరామ నామస్మరణలతో






ఎదుర్కోలు మహోత్సవం వైభవోపేతంగా కొనసాగింది. ఉత్తర ద్వార దర్శనం ఎదురెదురుగా శ్రీ రాములవారు, సీతమ్మ తల్లి ఆశీనులు కాగా వేదపండితులు, అర్చకులు పోటాపోటీగా వారిని కీర్తించారు. వధూవరుల వంశ కీర్తి ప్రతిష్ఠల్ని వేదపండితులు వివరించారు. చూడచక్కని వాడు ప్రపంచానికి ఆనందం పంచేవాడు రామచంద్రుడని రామయ్య తరపు పురోహితులు కీర్తించగా సుగుణాల రాశి సీతమ్మ వల్లే రామయ్యకు కీర్తి ప్రతిష్ఠలంటూ సీతమ్మ తల్లి తరుపున అర్చకులు అమ్మ వారిని కీర్తించారు. వేద మంత్రోచ్ఛారణలు, వేద పండితుల సంభాషణల మధ్య ఈ ఎదుర్కోలు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వధూ వరుల వంశాల విశిష్టతను వివరిస్తూ సీతారాముల ఔన్నత్యాన్ని అందరికీ చాటి చెప్పారు. సీతారాముల గుణగణాలను కొనియాడారు. చల్లని సీతమ్మకు చక్కని రామయ్య చక్కని జోడి అని వేద పండితులు సంభాషించారు. వారి జంట కనుల పంట అని సీతారాముల వారిని కొనియాడారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి



నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగాబిఆర్ఎస్ పార్టీ ఎస్సి సెల్ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే కమన్ వద్ద గల అయన విగ్రహం నకు పూలమాల వేసి నివాలాలు అర్పించడం జరిగింది ఈకార్యక్రమంలోమాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు దండు శేఖర్, సత్యప్రకాష్, ఎస్సి సెల్ అధ్యక్షులు నీలగిరి రాజు, నాయకులు చింతకాయల రాజు, ప్యాట సంతోష్,యేండల ప్రసాద్,మంజుల యాదవ్, విట్టల్, నరేష్, సాదిక్,అగ్గు సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు కొనసాగిద్దాం....

### చేవెళ్ల నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేనా భీమ్ భారత్

### హిమత్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు - పల్లగొల్ల అశోక్ యాదవ్

### ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి వేడుకలు



మొయినాబాద్ ఏప్రిల్ 05 **(నేటి శుభోదయ):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హిమత్ నగర్ చౌరస్తాలో హిమత్ నగర్ గ్రామ కమిటీ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కాంజర్ల శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు చేవేళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్, హిమాయత్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లగుల్ల అశోక్ యాదవ్, పాల్గొని ముందుగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలో దళిత ధ్రువతార తొలి భారత దేశ కార్మిక శాఖ మంత్రి దేశానికి అనేక సేవలు చేసినటువంటి బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల కోసం యువత పనిచేయాలని వారు కొనియాడారు ఈ సందర్భంగా మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తమ్మలి మణయ్య మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం అల్పు ఎరుగని పోరాటం చేసిన దళితుల ధ్రువతార బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశను కృషి చేసినటువంటి మహనీయుల ఆశయాలు నేటి యువతకు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతి నిధి గౌరీ సతీష్, టిడిపి నాయకులు షాబాద్ మాణిక్యం, ఎమ్మార్పీఎస్ మొయినాబాద్ మండల అధ్యక్షులు కొండిగారి మహేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కనగాళ్ల కృష్ణ మాధిగ, బోడ పెద్ద బాస్కర్ మాదిగ, బోడ బిక్షపతి మాదిగ, మండల ఉపాధ్యక్షులు దార్గు పల్లి రాజు మాదిగ, ఇందుర్ పాటి రవి మాదిగ, తదితరులు పాల్గొన్నారు

## బిజేపీ జిల్లా పదాధికారుల సమావేశం




నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** బిజెపి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి అధ్యక్షతన బిజెపి జిల్లా స్థాయి పదాధికారుల సమావేశం జిల్లా పార్టీ



కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హాజరు కావడం జరిగింది. దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త శ్రీ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. జిల్లా పదాధికారుల సమావేశాన్ని ఉద్దేశించి, బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి,ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 06 పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉన్నటువంటి అన్ని పోలింగ్ బూత్ లలో పార్టీ జెండా ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, పోలింగ్ బూత్ వారీగా సమావేశాలను నిర్వహించి పార్టీ సిద్ధాంతాలు, విజయయాత్రను ప్రజలకు వివరించాలి. ఎప్రిల్ 14 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో, పోలింగ్ బూత్ వారీగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డి మోహన్ రెడ్డి, మాజీ ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ కంచ్చెటి గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు పోతన్ కార్ లక్ష్మీనారాయణ, న్యాలం రాజు గారు, రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, కన్వీనర్లు,కో కన్వీనర్లు, వివిధ మోర్చా నాయకులు పాల్గొన్నారు

## ఆపరేషన్ చేయూత..

### 86 మంది మావోయిస్టు దళ సభ్యుల లొంగుబాటు



భద్రాద్రి కొత్తగూడెం, : మావోయిస్టులను లక్ష్యంగా చేసుకుని పోలీసులు చేపట్టిన ఆపరేషన్ చేయుత కార్యక్రమానికి భారీ స్పందన లభిస్తోంది. శనివారం కొత్తగూడెం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో 86 మంది దళ సభ్యులు లొంగిపోయారు. వీళ్లంతా బీజాపూర్, సుక్మా జిల్లా దళ సభ్యులుగా తెలుస్తోంది. అజ్ఞాతాన్ని వీడండి, జనజీవన స్రవంతిలో కలవండి.. ప్రభుత్వం ద్వారా వచ్చే సహాయ సహకారాన్ని అందిస్తాం.. అంటూ ఆపరేషన్ చేయూతను చేపట్టింది పోలీస్ శాఖ. ఈ కార్యక్రమం కింద.. లొంగిపోయిన ప్రతి సభ్యుడికి ఇవాళ రూ. 25 వేల చెక్కును ఐజీ చంద్రశేఖర్ రెడ్డి అప్పగించారు.లొంగిపోయిన వాళ్లలో 66 మంది పురుషులు, 20 మంది మహిళలు ఉన్నారు. ఈ సందర్భంగా ఐజీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి మావోయిస్టులు అడ్డంకిగా మారారు. పైగా మావోయిస్టు పార్టీ పేరుతో కొందరు బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. తక్షణమే ఆ పనిని ఆపాలి. గత నాలుగు నెలల్లో భారీ ఎత్తున మావోయిస్టు సభ్యుల లొంగిపోయారు. గత నాలుగు నెలల్లో జిల్లా వ్యాప్తంగా 203 మంది లొంగిపోగా.. మరో 66 మందిని అరెస్ట్ చేశాం అని అన్నారాయన. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ములుగ జిల్లా ఎస్పీ శబరీష్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. కిందటి నెలలోనూ ఆపరేషన్ చేయూతకు విశేష స్పందన లభించింది. ఒకేరోజు 64 మంది దళ సభ్యులు లొంగిపోయారు. ఇదిలా ఉంటే.. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్ట్ రహిత భారత్‌కు కేంద్ర హోం శాఖ పిలుపు ఇచ్చింది. ఈ క్రమంలో గత నాలుగు నెలల్లో 100 మందికి పైగా మావోయిస్టులను ఎన్‌కౌంటర్‌లలో భద్రతా బలగాలు మట్టుపెట్టాయి. ఈ క్రమంలో తాము శాంతి చర్చలకు సిద్ధమని, అవసరమైతే కాల్పుల విరమణ పాటిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మావోయిస్టులు ఓ లేఖ రాశారు.

## రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నాం

అమరావతి: మంచి చేసే నాయకుడు ఉంటే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. దూరదృష్టి తో ఆలోచిస్తే మంచి జరుగుతుందని అన్నారు. ఎన్టీఆర్ చందర్లపాడు మండలం ముప్పాళ్లలో చంద్రబాబు పర్యటించారు. ఈ విషయంపై మాట్లాడుతూ నాయకుడు విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు జరుగుతుందని చెప్పారు. డ్రైనేజీ సమస్య తీర్చేందుకు ఎన్ని నిధులు కావాలన్నా ఇస్తానని, భూగర్భ డ్రెయినేజీకి ఏర్పాట్లు చేస్తానని సిఎం వెల్లడించారు. జీవన ప్రమాణాలు పెంచుకోవాలనే మార్గదర్శులను తెచ్చామని, బంగారు కుటుంబాలను గుర్తించి ఆదుకుంటున్నామని తెలియజేశారు. తెలివి తేటలతో పనిచేస్తే కష్టపడాల్సిన అవసరం లేదని వివరించారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని, మొట్టమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చామని, ఆలోచన విధానంలో మార్పు రావాలని సిఎం కోరారు.జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని, జన్మభూమి పిలుపు ఇచ్చినప్పుడు అందరూ స్పందించారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. జన్మభూమి పిలుస్తుంది రావాలంటే ఎన్నో కార్యక్రమాలు చేశారని, ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలని అన్నారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సూచించారు. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తానని, తానెప్పుడు 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. తాము ఆలోచన దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదని, పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. తలసరి ఆదాయం పెరగాలని ఆకాంక్షిస్తున్నామని.. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నామని, పేదలకు వైద్య సేవ కింద డబ్బులిచ్చి ఆదుకుంటున్నామని తెలిపారు. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని చెప్పారు. ఆర్థిక వ్యవస్థ చాలా ఇబ్బందికరంగా ఉందని, గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయిందని మండిపడ్డారు. సంపద సృష్టించాలని.. ఆదాయం పెంచాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలని, అమరావతి నిర్మాణం పోలవరం కట్టాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఆర్థిక మాంద్యం భయాల వేళ ట్రంప్ ఏమన్నారంటే..

వాషింగ్టన్: ప్రపంచ దేశాలపై అమెరికా పరస్పర సుంకాలతో.. పలు దేశాల ఆర్థిక వ్యవస్థలు కకావికలం అవుతున్నాయి. ఆర్థిక మాంద్యం భయాలు నెలకొని.. అమెరికా మార్కెట్లు సైతం భారీ నష్టాలతో కుదేలు అవుతోంది. వరుసగా రెండో రోజూ వాల్‌స్ట్రీట్‌లో బ్లడ్‌బాత్‌తో పలు కంపెనీల షేర్లు దారుణంగా పడిపోయాయి. అయినప్పటికీ.. మరేం ఫర్వాలేదని ఆ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంటున్నారు. మార్కెట్ క్రాష్ భయాలను తోసిపుచ్చిన ఆయన.. తన టారిఫ్‌ల నిర్ణయానికి కట్టుబడి ఉంటానని, అందులో ఎలాంటి మార్పులు ఉండబోవని కుండబద్ధలు కొట్టారు. టారిఫ్ నిర్ణయం వల్ల అమెరికాలోకి పెట్టుబడి పెట్టడానికి చాలా మంది వస్తున్నారని, మున్నుపెన్నడూ లేని స్థాయిలో ధనవంతులు కావడానికి ఇదే మంచి సమయమని ట్రూత్‌లో ఓ పోస్టు చేశారు. పైగా తన నిర్ణయం అమెరికా ఆర్థిక వ్యవస్థకు సూపర్ ఛార్జ్‌గా పనికొస్తుందని.. టారిఫ్‌ల వల్ల బడా వ్యాపారాలకు వచ్చిన నష్టమేమీ లేదని అంటున్నారాయన. తాను విధించిన పరస్పర సుంకాలతో దిగుమతికి బదులు.. కంపెనీలు అమెరికా గడ్డపై ఉత్పత్తిని ప్రారంభిస్తాయని ట్రంప్ బలంగా నమ్ముతున్నారు. తద్వారా ఉద్యోగాల కల్పన, అటుపై అమెరికా ఆర్థిక వ్యవస్థను మార్చివేసే అవకాశం ఉందని భావిస్తున్నారాయన.

## పాపువా న్యూ గినియాలో భారీ భూకంపం..

పాపువా న్యూ గినియాలో భారీ భూకంపం సంభవించింది. శనివారం ఉదయం (స్థానిక సమయం) పాపువా న్యూ గినియాలో 6.9 తీవ్రతతో భూ ప్రకంపనలు సంభవించినట్లు యుఎస్ జియోలాజికల్ సర్వే ప్రకటించింది. పసిఫిక్ ద్వీప దేశమైన ఆలిస్ ద్వీపానికి 10 కిలోమీటర్ల (6 మైళ్ళు) లోతులో ఈ భూకంపం సంభవించిందని తెలిపింది. ఇది న్యూ బ్రిటన్ ద్వీపంలోని కింబే పట్టణానికి తూర్పున 194 కి.మీ (120 మైళు ్ళ) దూరంలో ఆఫ్‌షోర్‌లో ఏర్పడినట్లు పేర్కొంది. భూకంపం వచ్చిన వెంటనే పసిఫిక్ సునామీ హెచ్చరిక కేంద్రం సునామీ హెచ్చరిక జారీ చేయగా, తరువాత ఉపసంహరించుకుంది. భూకంపం కారణంగా పాపువా న్యూ గినియా తీరప్రాంతంలోని కొన్ని ప్రాంతాలలో 1 నుండి 3 మీటర్ల ఎత్తులో అలలు ఎగసిపడతాయని భావించారు. భూ ప్రకంపనల వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు పేర్కొన్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## హిట్టర్లు అవసరం.. అందుకే తిలక్‌ను వెనక్కి పంపించాం: హార్దిక్





సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ బ్యాటర్ తిలక్ వర్మ రిటైర్డ్ అవుట్‌గా వెనుదిరగడం క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీసింది. లక్ష్య ఛేదనలో ఐదో స్థానంలో వచ్చిన ఈ ఎడమచేతి వాటం ఆటగాడు.. 25 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద మైదానం నుంచి నిష్క్రమించాడు. అతడి స్థానంలో బౌలింగ్ ఆల్‌రౌండర్ మిచెల్ సాంట్నర్ క్రీజులోకి వచ్చాడు. ఈ నేపథ్యంలో స్పెషలిస్టు బ్యాటర్‌ను పెవిలియన్‌కు పంపి.. ఆల్‌రౌండర్‌ను రప్పించిన ముంబై నాయకత్వ బృందంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో లక్నో చేతిలో ఓటమి అనంతరం ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఈ విషయంపై స్పందించాడు.

హిట్టర్లు అవసరం.. అందుకే తిలక్‌ను వెనక్కి పంపించాం

"ఆఖర్లో మాకు హిట్టింగ్ ఆడే ఆటగాడు కావాలని అనుకున్నాం. క్రికెట్‌లో ఇలాంటివి సహజం. అయితే, ఒక్కోసారి మన ప్రయత్నాలు ఆశించిన ఫలితాలను ఇవ్వకపోవచ్చు. అయితే, వ్యూహాలు పక్కాగా అమలు చేస్తామని అనుకోవడంలో తప్పులేదు.ఒక్కోసారి ఇంకాస్త మెరుగైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. బౌలింగ్‌లో స్మార్ట్‌గా ఉండాలి. బ్యాటింగ్‌లో వివిధ ఆప్షన్లు ప్రయత్నించాలి. మనదైన శైలిలో ఆడుతూనే దూకుడు ప్రదర్శించగలగాలి" అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు.

ఓటమికి కారణం అదే

ఇక లక్నో చేతిలో ఓటమి తమను తీవ్ర నిరాశకు గురిచేసిందన్న హార్దిక్ పాండ్యా.. ప్రత్యర్థిని తక్కువ స్కోరుకు పరిమితం చేసి ఉంటే ఫలితం వేరేలా ఉండేదన్నాడు. అయితే, తనకు ఏకనా వికెట్ మీద ప్రయోగాలు చేసేందుకు ఎక్కువగా ఆప్షన్లు దొరకలేదని.. వికెట్లు తీయడం కంటే కూడా తాము డాట్ బాల్స్ వేసేందుకే ఎక్కువగా ప్రయత్నించామని తెలిపాడు. బ్యాటర్ల వైఫల్యం తీవ్ర ప్రభావం చూపిందని.. తమ పరాజయానికి అదే కారణమని పేర్కొన్నాడు.

లక్నో ఓపెనర్లు ధనాధన్

కాగా ఐపీఎల్-2025లో భాగంగా శుక్రవారం నాటి మ్యాచ్‌లో లక్నో-ముంబై జట్లు తలపడ్డాయి. సొంత మైదానం ఏకనాలో టాస్ ఓడిన లక్నో తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్లు మిచెల్ మార్ష్ (31 బంతుల్లో 60), ఐడెన్ మార్క్రమ్ (38 బంతుల్లో 53) అదరగొట్టగా.. నికోలస్ పూరన్ (12), కెప్టెన్ రిషభ్ పంత్ (2) పూర్తిగా నిరాశపరిచారు. ఈ క్రమంలో ఆయుశ్ బదోని (19 బంతుల్లో 30), డేవిడ్ మిల్లర్ (14 బంతుల్లో 27) మెరుపు బ్యాటింగ్‌తో ఇన్నింగ్స్ చక్కదిద్దారు. ఆఖర్లో శార్దూల్ ఠాకూర్ ఐదు, ఆవేశ్ ఖాన్ రెండు పరుగులతో అజేయంగా నిలిచారు. ఫలి తంగా నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి లక్నో 203 పరుగులు స్కోరు చేసింది. ముంబై బౌలర్లలో కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఐదు వికెట్లతో చెలరేగగా.. విఘ్నేశ్ పుతూర్, ట్రెంట్ బౌల్ట్, అశ్వనీ కుమార్ ఒక్కో వికెట్ తీశారు. ఇక లక్ష్య ఛేదనలో ఆరం భం నుంచే ముంబై తడ'బ్యా'టుకు గురైంది. ఓపెనర్లు విల్ జాక్స్ (5), రియాన్ రికెల్టన్ (10) స్వల్ప వ్యవధిలో పెవిలియన్ చేరారు.

నమన్, సూర్య, హార్దిక్ పోరాటం వృథా

ఈ క్రమంలో వన్‌డౌన్ బ్యాటర్ నమన్ ధీర్.. సూర్యకుమార్ యాదవ్‌తో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. నమన్ 24 బంతుల్లో 46 రన్స్ చేయగా.. సూర్య 43 బంతుల్లో 67 పరుగులు సాధించాడు. అయితే, క్రీజులో నిలదొక్కుకునేందుకు కష్టపడ్డ తిలక్ వర్మ 23 బంతుల్లో రెండు ఫోర్ల సాయంతో 25 పరుగులు చేసిన క్రమంలో.. మేనేజ్‌మెంట్ అతడిని వెనక్కి పిలిపించింది. అప్పటికి ముంబై విజయానికి 24 పరుగులు కావాల్సి ఉండగా.. మిగిలింది కేవలం ఏడు బంతులు మాత్రమే. ఆ సమయంలో కెప్టెన్ హార్దిక్ పాండ్యా(16 బంతుల్లో 28 నాటౌట్) క్రీజులో ఉండగా.. తిలక్ స్థానంలో సాంట్నర్ వచ్చాడు. అయితే, ఆఖరి ఓవర్‌ను లక్నో పేసర్ ఆవేశ్ ఖాన్ కట్టుదిట్టంగా వేసి.. కేవలం తొమ్మిది పరుగులే ఇచ్చాడు. దీంతో ముంబై 191 పరుగుల వద్ద నిలిచిపోయి.. 12 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. లక్నో బౌలర్లలో శార్దూల్ ఠాకూర్, ఆకాశ్ దీప్, ఆవేశ్ ఖాన్ ఒక్కో వికెట్ తీయగా.. పొదుపుగా బౌలింగ్ చేసి నమన్ వికెట్ తీసిన దిగ్వేశ్ సింగ్ రాఠి (1/21)కి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. కాగా ముంబై ఇప్పటి వరకు ఈ సీజన్‌లో నాలుగు మ్యాచ్‌లు పూర్తి చేసుకుని.. ఒక్కటి మాత్రమే గెలిచింది.

### రూ. 18 కోట్లు! .. ఒక్క మ్యాచ్‌లోనూ రాణించలేదు..

## అందరి కళ్లు అతడి మీదే..



యశస్వి జైస్వాల్.. ఈ టీమిండియా స్టార్ క్రికెటర్ పేరు గత కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తోంది. తన కెరీర్‌కు పునాది వేసిన ముంబై క్రికెట్‌ను వీడిన ఈ ఎడమచేతి వాటం బ్యాటర్.. తదుపరి దేశవాళీ సీజన్‌లో గోవాకు ఆడనుండటం చర్చకు దారితీసింది. ముంబై కెప్టెన్ అజింక్య రహానే, యాజమాన్యంతో విభేదాల వల్లే జైసూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఊహాగానాలు రావడం గమనార్హం.

వరుస వైఫల్యాలు..

ఇదిలా ఉంటే.. గత కొంతకాలంగా యశస్వి జైస్వాల్ ఫామ్‌లేమితో సతమతం అవుతున్న విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాతో బోర్డర్-గావస్కర్ ట్రోఫీ టెస్టు సిరీస్‌లో, ఇంగ్లండ్‌తో వన్డేలోనూ పరుగులు రాబట్టలేక ఇబ్బంది పడ్డాడు. ఇక ఐపీఎల్-2025 లోనూ యశస్వి జైస్వాల్ బ్యాటింగ్ వైఫల్యం కొనసాగుతోంది.

రూ. 18 కోట్లకు రిటైన్ చేసుకుంటే..

మెగా వేలానికి ముందు రాజస్తాన్ రాయల్స్ తమ ఓపెనర్ జైసూను ఏకంగా రూ. 18 కోట్లకు అట్టిపెట్టుకుంది. అయితే, ఇప్పటి వరకు ఈ సీజన్‌లో ఆడిన మూడు మ్యాచ్‌లలోనూ అతడు తేలిపోయాడు. తన స్థాయికి తగ్గట్లుగా ఒక్కసారీ బ్యాట్ ఝులిపించలేకపోయాడు. మూడు ఇన్నింగ్స్‌లో కలిపి 11.33 సగటుతో 34 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇదిలా ఉంటే.. రాజస్తాన్ రాయల్స్ ఇప్పటి వరకు ఈ సీజన్‌లో ఆడిన మూడు మ్యాచ్‌లలో ఒక్కటే గెలిచింది. ఇక శనివారం నాటి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. ఈ నేపథ్యంలో యశస్వి జైస్వాల్ ఆట తీరుపై టీమిండియా మాజీ క్రికెటర్, కామెంటేటర్ ఆకాశ్ చోప్రా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

అతడే ముఖ్యం

"జైస్వాల్ ఇప్పటికీ పరుగులు చేయలేక ఇబ్బంది పడుతున్నాడు. ఓపెనర్‌గా తను బ్యాట్ ఝులిపిస్తేనే జట్టుకు ఉపయోగకరంగా ఉంటుంది. జట్టులో అతడు అత్యంత కీలక సభ్యుడు. తప్పక పరుగులు చేయాల్సిన బాధ్యత అతడిపై ఉంది. పంజాబ్‌తో మ్యాచ్‌లో అందరి దృష్టి అతడి మీదే కేంద్రీకృతమై ఉంటుందనడంలో సందేహం లేదు" అని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు.

**సంజూ రాకతో**

ఇక పంజాబ్‌తో మ్యాచ్ సందర్భంగా సంజూ శాంసన్ కెప్టెన్‌గా విధుల్లో చేరనుండటం రాజస్తాన్‌కు సానుకూలాంశంగా పరిణమించింది. ఈ నేపథ్యంలో ఆకాశ్ చోప్రా మాట్లాడుతూ.. "కెప్టెన్‌గా, కీపర్‌గా రాయల్స్ సంజూను మిస్ అయింది. పరిస్థితులకు తగ్గట్లుగా నిర్ణయాలు తీసుకోవడంలో అతడు దిట్ట. కీపర్‌గానూ జట్టుకు అతడి సేవలు ముఖ్యం. కాబట్టి అతడి రాకతో జట్టులో సానుకూల వాతావరణం ఏర్పడింది" అని పేర్కొన్నాడు.

## పాకిస్తాన్‌కు ఘోర ఓటమి.. సిరీస్ క్లీన్‌స్వీప్ చేసిన కివీస్




పాకిస్తాన్‌తో మూడో వన్డేలోనూ న్యూజిలాండ్ ఘన విజయం సాధించింది. తద్వారా మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. మౌంట్ మౌంగనూయ్‌లో శనివారం జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్తాన్.. తొలుత బౌలింగ్ చేసింది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన కివీస్ జట్టుకు ఆదిలోనే షాక్ తగిలింది. నసీం షా బౌలింగ్‌లో ఓపెనర్ నిక్ కెల్లీ 3 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అవుటయ్యాడు. అయితే, మరో ఓపెనర్ రైస్ మరియూ , హెన్రీ నికోల్స్ కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దారు.

కెప్టెన్ ధనాధన్

రైస్ 61 బంతుల్లో ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లతో 58 పరుగులు చేయగా.. నికోల్స్ 40 బంతుల్లో ఒక ఫోర్ సాయంతో 31 రన్స్ రాబట్టాడు. ఇక నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేసిన డారిల్ మిచెల్ 53 బంతుల్లో 43 పరుగులతో అలరించగా.. టిమ్ సీఫర్ట్ (26) కూడా రాణించాడు. మిగతావాళ్లలో కెప్టెన్ మైకేల్ బ్రేస్‌వెల్ అర్ధ శతకం (40 బంతుల్లో 59) ఆకట్టుకున్నాడు. కాగా అవుట్ ఫీల్డ్ తడిగా ఉన్న కారణంగా ఈ మ్యాచ్‌ను 42 ఓవర్లకు కుదించగా.. నిర్ణీత ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి న్యూజిలాండ్ 264 పరుగులు సాధించింది. పాక్ బౌలర్లలో ఆకిఫ్ జావేద్ అత్యధికంగా నాలుగు వికెట్లు తీయగా.. నసీం షా రెండు, ఫాహీమ్ అష్రఫ్, సుఫియాన్ ముకీమ్ ఒక్కో వికెట్ తీశారు.

బాబర్ ఆజం ఎట్టకేలకు

ఈ క్రమంలో లక్ష్య ఛేదనకు దిగిన పాకిస్తాన్ మరోసారి నిరాశపరిచింది. 40 ఓవర్లలో 221 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఓపెనర్లలో అబ్దుల్లా షఫీక్ (56 బంతుల్లో 33) ఫర్వాలేదనిపించగా.. ఇమామ్ ఉల్ హక్ (1) పూర్తిగా విఫలమయ్యాడు. బాబర్ ఆజం మాత్రం ఈసారి అర్ధ శతకంతో రాణించాడు. మిగతా వాళ్లలో కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ (37), తయ్యబ్ తాహిర్ (33) మాత్రమే ఓ మోస్తరుగా బ్యాటింగ్ చేయగా ఉస్మాన్ ఖాన్ (12), సల్మాన్ ఆఘా (11) నిరాశపరిచారు. నసీం షా 17 పరుగులు చేశాడు.

బెన్ సీర్స్ మరోసారి

కివీస్ బౌలర్లలో గత మ్యాచ్‌లో ఐదు వికెట్లు తీసిన బెన్ సీర్స్ మరోసారి ఫైఫర్ సాధించాడు. 9 ఓవర్ల బౌలింగ్‌లో 34 పరుగులే ఇచ్చి ఐదు వికెట్లు కూల్చాడు. మిగిలిన వాళ్లలో జేకబ్ డఫీ రెండు, మైకేల్ బ్రేస్‌వెల్, ముహమ్మద్ అబ్బాస్, డారిల్ మిచెల్ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు.

పరిపూర్ణ పరాజయం

కాగా మూడో వన్డేలో ఓటమితో పాకిస్తాన్ న్యూజిలాండ్ పర్యటన పరిపూర్ణ పరాజయంతో ముగిసింది. నిజానికి కేన్ విలియమ్సన్, మిచెల్ సాంట్నర్, రచిన్ రవీంద్ర వంటి స్టార్లు లేకుండానే కివీస్ పాక్‌తో మ్యాచ్‌లు ఆడింది. అయినప్పటికీ పాకిస్తాన్ జట్టు మాత్రం ఆతిథ్య జట్టుపై ఏ దశలోనూ ఆధిపత్యం కనబరచలేకపోయింది.ఇక అంతకు ముందు ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లోనూ పాకిస్తాన్ కివీస్ చేతిలో 4-1తో ఓటమిపాలైంది. కాగా న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో సల్మాన్ ఆఘా, వన్డే సిరీస్‌లో మహ్మద్ రిజ్వాన్ పాకిస్తాన్ జట్లకు కెప్టెన్లుగా వ్యవహరించారు. మరోవైపు.. రెగ్యులర్ సారథుల గైర్హాజరీలో కివీస్‌ను మైకేల్ బ్రేస్‌వెల్ ముందుండి నడిపించాడు.

న్యూజిలాండ్ వర్సెస్ పాకిస్తాన్ మూడో వన్డే స్కోర్లు

న్యూజిలాండ్: 264/8 (42)

పాకిస్తాన్: 221 (40)

ఫలితం: 43 పరుగుల తేడాతో పాకిస్తాన్‌పై న్యూజిలాండ్ విజయం

## నువ్విక మారవా?..
## లక్నో జట్టుకు రెండు భారీ షాకులు.. పాపం పంత్!



గెలుపు జోష్‌లో ఉన్న లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌లో లక్నో జట్టు తప్పిదానికి గానూ ఐపీఎల్ పాలక మండలి అతడికి జరిమానా విధించింది. నిర్ణీత సమయంలో ఓవర్ల కోటా పూర్తి చేయనందున రూ. 12 లక్షల ఫైన్ వేసింది.

**దిగ్వేశ్‌కి మరోసారి షాక్**

అదే విధంగా.. లక్నో స్పిన్నర్ దిగ్వేశ్ సింగ్ రాఠీకి ఐపీఎల్ పాలక మండలి మరోసారి షాకిచ్చింది. అనుచిత ప్రవర్తనకు గానూ మ్యాచ్ ఫీజులో యాభై శాతం మేర కోత విధించడంతో పాటు.. అతడి ఖాతాలో మరో డీమెరిట్ పాయింట్ జతచేసింది.

**203 పరుగులు**

ఐపీఎల్-2025 లో భాగంగా లక్నోలోని ఏకనా స్టేడియంలో ఎల్ఎస్‌జీ- ముంబై ఇండియన్స్ మధ్య శుక్రవారం మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన ముంబై తొలుత బౌలింగ్ ఎంచుకోగా..

లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు సాధించింది.

ఓపెనర్లు మిచెల్ మార్ష్ (60), ఐడెన్ మార్క్రమ్ (53), ఆయుశ్ బదోని (30), డేవిడ్ మిల్లర్(27) రాణించారు. ముంబై బౌలర్లలో కెప్టెన్ హార్దిక్ పాండ్యా అత్యధికంగా ఐదు వికెట్లు తీయగా.. విఘ్నేశ్ పుతూర్, అశ్వనీ కుమార్, ట్రెంట్ బౌల్ట్ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు.

**పన్నెండు పరుగుల తేడాతో**

ఇక లక్ష్య ఛేదనలో ముంబై ఐదు వికెట్లు నష్టపోయి 191 పరుగులకే పరిమితమైంది. నమన్ ధీర్ (24 బంతుల్లో 46), సూర్యకుమార్ యాదవ్ (43 బంతుల్లో 67), హార్దిక్ పాండ్యా (16 బంతుల్లో 28 నాటౌట్) పోరాటం వృథాగా పోయింది. పన్నెండు పరుగుల తేడాతో లక్నో చేతిలో ముంబై ఓటమి పాలైంది.

అయితే, ఈ మ్యాచ్‌లో లక్నో జట్టు నిర్ణీత సమయంలో 20 ఓవర్ల కోటా పూర్తి చేయలేకపోయింది. ఫలితంగా ఆఖరి ఓవర్లో 30 యార్డ్ సర్కిల్‌లోకి అదనంగా ఓ ఫీల్డర్‌ను పిలవాల్సి వచ్చింది. ముంబై విజయానికి చివరి ఓవర్లో 22 పరుగులు అవసరమైన వేళ కేవలం నలుగురు ఫీల్డర్లను మాత్రమే రింగ్ బయట ఉంచాల్సి వచ్చింది. దీనితో పాటు.. స్లో ఓవర్ రేటు మెయింటెన్ చేసిన కారణంగా ఆ జట్టు కెప్టెన్ పంత్‌కు జరిమానా కూడా పడింది.

**స్లో ఓవర్ రేటు**

"లక్నోలోని భారత రత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఏకనా క్రికెట్ స్టేడియంలో శుక్రవారం ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌లో స్లో ఓవర్ రేటు మెయింటెన్ చేసినందు వల్ల లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్‌కు జరిమానా విధించడమైనది" అని ఐపీఎల్ ఒక ప్రకటన విడుదల చేసింది.

ఇదిలా ఉంటే.. దిగ్వేశ్ సింగ్ రాఠీ విషయంలోనూ ఐపీఎల్ పాలక మండలి మరో ప్రకటన జారీ చేసింది. "లక్నోలోని భారత రత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఏకనా క్రికెట్ స్టేడియంలో శుక్రవారం ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్ సందర్భంగా ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన లక్నో బౌలర్ దిగ్వేశ్ సింగ్ మ్యాచ్ ఫీజులో యాభై శాతం కోత విధిస్తున్నాం.

**మళ్లీ అదే తప్పు**

ఆర్టికల్ 2.5లోని లెవల్ 1 తప్పిదానికి అతడు పాల్పడ్డాడు. ఈ సీజన్‌లో అతడు నిబంధనలు అతిక్రమించడం ఇది రెండోసారి. మంగళవారం పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లోనూ దిగ్వేశ్ రూల్స్ ఉల్లంఘించాడు. అప్పుడు ఒక డీమెరిట్ పాయింట్‌తో పాటు తాజాగా మరో డీమెరిట్ పాయింట్ అతడి ఖాతాలో చేరింది" అని సదరు ప్రకటనలో పేర్కొంది. అయితే, దిగ్వేశ్‌కు ఫైన్ వేయడానికి గల కారణం.. నమన్ వికెట్ తీసిన తర్వాత.. మరోసారి నోట్‌బుక్‌లో రాస్తున్నట్లుగా సెలబ్రేట్ చేసుకోవడం అని తెలుస్తోంది.

**నువ్విక మారవా? .. పాపం పంత్!**

కాగా ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌లో.. లక్నో జట్టులోని మిగతా బౌలర్లతో పోలిస్తే దిగ్వేశ్ సింగ్ పొదుపుగా బౌలింగ్ చేశాడు. నాలుగు ఓవర్ల కోటా పూర్తి చేసి కేవలం 21 పరుగులే ఇచ్చి.. నమన్ ధీర్ రూపంలో కీలక వికెట్ తీశాడు. ఈ క్రమంలో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు.

కానీ తన అనుచిత ప్రవర్తనతో ఇలా మరోసారి శిక్షను అనుభవించాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో నెటిజన్లు దిగ్వేశ్‌పై.. "మారవా.. నువ్విక మారవా?" అంటూ మీమ్స్ ట్రోల్స్ చేస్తున్నారు.

మరోవైపు..బ్యాటర్‌గా విఫలమవుతున్న పంత్‌కు ఇలా సారథిగానూ ఎదురుదెబ్బ తగలడం పట్ల.. 'పాపం పంత్' అంటూ సెటైర్లు వేస్తున్నారు.

## అదరగొట్టిన కేఎల్ రాహుల్..
## ఢిల్లీ మంచి స్కోరు.. చివర్లో కట్టడి చేసిన చెన్నై



ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ) బ్యాటింగ్?లో అదరగొట్టింది. చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్?కే)తో జరుగుతున్న మ్యాచ్?లో తొలుత బ్యాటింగ్ చేసి రాణించింది. చెన్నైలోని చెపాక్? స్టేడియంలో నేడు (ఏప్రిల్ 5) జరుగుతున్న ఐపీఎల్ 2025 మ్యా?చ్?లో ఢిల్లీ బ్యాటర్ కేఎల్ రాహుల్ (51 బంతుల్లో 77 పరుగులుబీ 6 ఫోర్లు, 3 సిక్సులు) హిట్టింగ్?తో రెచ్చిపోయాడు. మొత్తంగా 20 ఓవర్లలో 6 వికెట్లకు 183 పరుగులు చేసింది ఢిల్లీ. బ్యాటింగ్?కు కాస్త కష్టంగా ఉన్న చెపాక్ పిచ్?పై మంచి స్కోరు సాధించింది. చెన్నై ముందు 184 రన్స్ టార్గెట్ ఉంది. ఢిల్లీ బ్యాటింగ్ ఎలా సాగిందంటే..

ఆరంభంలో షాక్.. రాహుల్, పోరెల్ అదుర్స్

టాస్ గెలిచి బ్యాటింగ్?కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓపెనర్ జేక్ (ఫ్రేజర్ మెక్?గుర్క్ (0) తొలి ఓవర్ ఐదో బంతికి డకౌట్ అయ్యాడు. దీంతో పరుగుల కంటే ముందుగా వికెట్ల ఖాతా ఓపెన్ అయింది. అయితే, మరో ఓపెనర్ కేఎల్ రాహుల్ నిలకడగా ఆడాడు. అభిషేక్ పోరెల్ (20 బంతుల్లో 33 పరుగులుబీ 4 ఫోర్లు, ఓ సిక్స్) దూకుడుగా హిట్టింగ్ చేశాడు. వేగంగా పరుగులు రాబట్టాడు. దీంతో ఆరు ఓవర్లలోనే 50 పరుగుల మార్క్ దాటింది ఢిల్లీ. ఆ తర్వాత ఏడో ఓవర్లో పోరెల్?ను ఔట్ చేశాడు చెన్నై స్పిన్నర్ రవీంద్ర జడేజా. దీంతో 54 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది.

దూకుడు పెంచిన రాహుల్

పోరెల్ ఔటయ్యాక కేఎల్ రాహుల్ దూకుడు పెంచాడు. హిట్టింగ్ రోల్ తీసుకున్నాడు. అదిరిపోయే షాట్లతో మోతెక్కించాడు. కెప్టెన్ అక్షర్ పటేల్ (14 బంతుల్లో 21 పరుగులు) ఉన్నంతలో వేగంగా ఆడాడు. చెన్నై స్పిన్నర్ నూర్ అహ్మద్ 11వ ఓవర్లో పటేల్?ను బౌల్డ్ చేశాడు. సమీర్ రిజ్వీ (15 బంతుల్లో 20 పరుగులు) కాసేపు నిలిచాడు. ఓ వైపు వికెట్లు పడుతున్నా రాహుల్ అదే జోరుతో ఆడాడు. ఈ క్రమంలో 33 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేరుకున్నాడు కేఎల్. ఈ సీజన్?లో ఢిల్లీకి వచ్చిన రాహుల్.. ఆ ఫ్రాంచైజీ తరపున తొలి అర్ధ శతకం చేశాడు. 17వ ఓవర్లో 150 మార్క్ దాటింది ఢిల్లీ.

### కేఎల్ రాహుల్ సూపర్ ఫిఫ్టీ..
### ఢిల్లీ క్యాపిటల్స్ హ్యాట్రిక్ విన్

ఐపీఎల్-2025లో ఢిల్లీ క్యాపిటల్స్ జైత్ర యాత్ర కొనసాగుతోంది. ఈ మెగా టోర్నీలో భాగంగా చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 25 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించింది. 184 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సీఎస్‌కే నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 158 పరుగులకే పరిమితమైంది.

సీఎస్‌కే బ్యాటర్లలో విజయ్ శంకర్ 69 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా.. ఎంఎస్ ధోని(30 నాటౌట్) పర్వాలేదన్పించాడు. మిగితా బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. ఢిల్లీ బౌలర్లలో విప్రజ్ నిగమ్ రెండు వికెట్లు పడగొట్టగా.. ముఖేష్ కుమార్, కుల్దీప్ యాదవ్, స్టార్క్ తలా వికెట్ సాధించారు. సీఎస్‌కేకు ఇది వరుసగా మూడో ఓటమి కాగా.. ఢిల్లీ క్యాపిటల్స్‌కు వరుసగా మూడో విజయం కావడం గమనార్హం.

**రాహుల్ సూపర్ ఫిఫ్టీ..**

ఇక ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. ఢిల్లీ బ్యాటర్లలో కేఎల్ రాహుల్ అద్భుతమైన హాఫ్ సెంచరీతో చెలరేగాడు. 51 బంతులు ఎదుర్కొన్న రాహుల్.. 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో 77 పరుగులు చేశాడు. రాహుల్‌తో పాటు పోరెల్(33), స్టబ్స్(24), రిజ్వీ(21) రాణించారు. సీఎస్‌కే బౌలర్లలో ఖలీల్ అహ్మద్ రెండు వికెట్లు పడగొట్టగా.. రవీంద్ర జడేజా, నూర్ అహ్మద్, పతిరానా తలా వికెట్ సాధించారు.

# 'మ్యాడ్ స్క్వేర్' మూవీ రివ్యూ

# సినిమా చిత్రం

నటీనటులు: నార్నె నితిన్- సంగీత్ శోభన్- రామ్ నితిన్- విష్ణు ఓయ్- ప్రియాంక జవాల్కర్- మురళీధర్ గౌడ్- సునీల్- శుభలేఖ సుధాకర్- అనీష్ కురువిల్లా- సత్యం రాజేష్ తదితరులు
సంగీతం: భీమ్స్ సిసిరోలియో నేపథ్య సంగీతం: తమన్
ఛాయాగ్రహణం: శ్యామ్ దత్
నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ- సాయి సౌజన్య







రచన-దర్శకత్వం: కళ్యాణ్ శంకర్ 'మ్యాడ్' మూవీతో యువ ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తింది చిత్ర బృందం. ఇప్పుడా చిత్రానికి సీక్వెల్ తయారైంది. కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో నార్నె నితిన్-సంగీత్ శోభన్-రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించిన 'మ్యాడ్ స్క్వేర్' ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి 'మ్యాడ్' లాగే ఇదీ ప్రేక్షకులను నవ్వించగలిగిందా? తెలుసుకుందాం పదండి.

కథ: చదువు ముగించుకుని జీవితంలో సెటిలైన 'మ్యాడ్' గ్యాంగ్ మనోజ్ (రామ్ నితిన్).. అశోక్ (నార్నె నితిన్).. దామోదర్ (సంగీత్ శోభన్).. తమ ఫ్రెండ్ అయిన లడ్డు (విష్ణు ఓయ్) పెళ్లి చూడడం కోసం తన ఇంటికొస్తారు. కానీ కాసేపట్లో తాళి కట్టాల్సి ఉండగా 'మ్యాడ్' గ్యాంగుతో పాటుగా వచ్చిన అబ్బాయితో పెళ్లికూతురు వేరే అబ్బాయితో లేచిపోతుంది. దీంతో తన స్నేహితుల మీద కోపం పెంచుకుంటాడు లడ్డు. అతణ్ని కూల్ చేయడానికి ముందు హనీమూన్ ప్లాన్ చేసిన గోవాకే బయల్దేరుతుంది మ్యాడ్ గ్యాంగ్. కానీ అక్కడికి వెళ్లాక పెద్ద సమస్యలో చిక్కుకుంటారు. ఆ సమస్య ఏంటి.. దాన్నుంచి వాళ్లెలా బయటపడ్డారు అన్నది మిగతా కథ.

కథనం-విశ్లేషణ: తెలుగులో కామెడీ సినిమాలు చాలానే చూశాం కానీ.. 'మ్యాడ్' వాటిలో స్పెషల్. అందులో కథ అంటూ ఏమీ ఉండదు. స్క్రీన్ ప్లే స్ట్రక్చర్ అంటూ ఏమీ కనిపించదు. కాలేజీలో గ్యాంగ్స్ మధ్య జస్ట్ ఏదో ఒక సిచువేషన్ క్రియేట్ చేయడం.. క్యారెక్టర్లను నిలబెట్టి పంచు డైలాగులు వేయించడం.. సినిమా అంతా ఇదే వరస. కానీ ఆ పంచులే భలేగా పేలుతూ వినోదాన్ని పంచాయి. హీరో హీరోయిన్లు ఆకర్షణీయంగా కనిపించారు.. పాత్రలకు తగ్గట్లు పెర్ఫామ్ చేశారు.. కాలేజ్ సెటప్ బాగా కుదిరింది.. మంచి పాటలూ తోడై సినిమా యువతను బాగా ఆకట్టుకుంది. ఈ సినిమాకు సీక్వెల్ అంటే ఇంకా ఎక్కువ వినోదం ఆశించడం సహజం. ఈసారి కాలేజీలోనే కథను నడిపిస్తే మొనాటనస్ అవుతుందనేమో.. పెళ్లి-గోవా అంటూ సెటప్ మొత్తం మార్చారు. కానీ ఈ సెటప్ లో అనుకున్నంతగా వినోదం పండలేదు. 'మ్యాడ్'లో సహజంగా తన్నుకొచ్చిన వినోదం.. ఇక్కడ మాత్రం ఫోర్స్డ్ ఫీల్ కలిగిస్తుంది. 'మ్యాడ్'లో మాదిరి సరైన సిచువేషన్లు క్రియేట్ చేసి సహజంగా వినోదాన్ని పండించడంలో దర్శకుడు కళ్యాణ్ శంకర్ ఫెయిలయ్యాడు. అలా అని ఇందులో నవ్వులే పండలేదని కాదు.. కొన్ని సీన్లు బాగానే పేలాయి. కానీ 'మ్యాడ్'లో మాదిరి నాన్ స్టాప్ ఫన్ డోస్ మాత్రం ఇందులో లేదు. 'మ్యాడ్ స్క్వేర్' చాలా ప్రామిసింగ్ గానే మొదలవుతుంది. కాలేజీ జీవితం అయిపోయాక లడ్డు పెళ్లి కోసం 'మ్యాడ్' గ్యాంగ్ మళ్లీ కలవడంతో ఈ కథ మొదలవుతుంది. తన దోస్తులు వచ్చారని సంతోషించడం పోయి వీళ్లేం తలనొప్పి తెచ్చిపెడతారో అని లడ్డు కంగారు పడడం.. అందుకు తగ్గట్లే ముగ్గురు ఫ్రెండ్స్ నానా అల్లరి చేయడం.. ఇలా పెళ్లి ఇంట్లో సందడి సందడిగా సాగిపోతాయి సన్నివేశాలు. ముఖ్యంగా లడ్డు పెళ్లి ఆగిపోవడం.. తదనంతర పరిణామాలు కడుపుబ్బ నవ్విస్తాయి. చాలా సినిమాల్లో చూసిన కామెడీనే అయినా.. పెళ్లి ఆగిపోవడం గురించి అడగని వాళ్లకు కూడా చెప్పి ఫ్రెండును ఇబ్బంది పెట్టే నేపథ్యంలో కామెడీ హిలేరియస్ అనిపిస్తుంది. చివరికి గోవాలో ఫుడ్ డెలివరీ బాయ్ కి సైతం విషయం చెబితే అతను జాలిపడడం లాంటి సీన్లు ప్రేక్షకుల కడుపులు చెక్కలు చేస్తాయి. కథ పెళ్లి ఇంటి నుంచి గోవాకు మారిన కొంత సేపటి వరకు 'మ్యాడ్' సరదాగానే సాగిపోతుంది. కానీ ఈ కథకు క్రైమ్ కామెడీ టచ్ ఇచ్చాకే 'మ్యాడ్' గాడి తప్పుతుంది. అనేక బాలీవుడ్ సినిమాలను తలపిస్తూ సాగే ఎపిసోడ్లలో కామెడీ పండలేదు. 'జాతిరత్నాలు' సినిమాను కూడా గుర్తు చేసే ద్వితీయార్ధం ప్రేక్షకులను అనుకున్నంతగా ఎంగేజ్ చేయలేకపోయింది. ఒక దశ దాటాక దర్శకుడి దగ్గర పంచులు అయిపోయాయేమో అనిపిస్తుంది. క్యారెక్టర్లన్నీ బాగా అలవాటు అయిపోయి.. ఎవరు ఏం మాట్లాడతారో.. దేనికి ఎలా రియాక్టవుతారో ముందే అంచనా వచ్చేస్తుంది. అందువల్లే కామెడీ పంచులు పేలలేదు. ద్వితీయార్థంలో కామెడీ పండించడానికి సరైన సిచువేషన్లు క్రియేట్ చేయలేకపోయారు. బ్రోతల్ హౌస్ లో కన్ఫ్యూజింగ్ కామెడీ పూర్తిగా తేలిపోయింది. మాఫియా డాన్ గా సునీల్ పాత్ర చుట్టూ కొన్ని సీన్లు మాత్రం నవ్విస్తాయి. సినిమా పూర్తిగా నాన్ సీరియస్ మోడ్ లో సాగుతుండడంతో క్రైమ్ ఎలిమెంట్ మీద ఆసక్తి కలగదు. ముగింపు సన్నివేశాలు పర్వాలేదు. ప్రథమార్ధంలో కామెడీ.. మంచి ఊపున్న పాటలు పడడం.. రెండు పాటల్లో ప్రియాంక జవాల్కర్-మోనికా రెబ్బాల అందచందాలు ప్లస్ పాయింట్స్. కానీ ఫస్ట్ పార్ట్ లో మాదిరి రొమాంటిక్ ట్రాక్స్ లేకపోవడం మైనస్. మొత్తంగా చూస్తే.. 'మ్యాడ్ స్క్వేర్' ఓ మోస్తరు వినోదంతో ఓకే అనిపిస్తుంది. కానీ 'మ్యాడ్' మాదిరి ఇందులో ఆర్గానిక్ కామెడీని చూడలేం. దాన్ని మించిన వినోదం అంటూ టీం పెంచిన అంచనాలను సీక్వెల్ అందుకోలేకపోయింది.

నటీనటులు:

'మ్యాడ్' గ్యాంగ్ మంచి ఎనర్జీతో నటించింది. ముఖ్యంగా సంగీత్ శోభన్ మరోసారి చెలరేగిపోయాడు. ఫస్ట్ పార్ట్ తో పోలిస్తే తనలో మరింత కాన్ఫిడెన్స్ కనిపిస్తుంది. తన కామెడీ టైమింగ్ భలేగా అనిపిస్తుంది. రామ్ నితిన్ సైతం హుషారుగా నటించాడు. నార్నె నితిన్ మాత్రం జస్ట్ ఓకే అనిపిస్తాడు. ఈ ముగ్గురు హీరోల కంటే విష్ణు ఓయ్ కి ఎక్కువ మార్కులు పడతాయి. అతను ప్రతి సీన్లోనూ నవ్వించాడు. పెళ్లి చెడిపోయిన కుర్రాడిగా విష్ణును చూస్తేనే నవ్వొస్తుంది. తన తండ్రి పాత్రలో మురళీధర్ గౌడ్ అదరగొట్టాడు. ఈ తండ్రీ కొడుకుల వినోదమే సినిమాకు మేజర్ హైలైట్. సునీల్ కామెడీ డాన్ పాత్రలో మెప్పించాడు. సత్యం రాజేష్.. అనీష్ కురువిల్లా.. వీళ్లంతా మామూలుగా అనిపిస్తారు.

సాంకేతిక వర్గం: 'మ్యాడ్ స్క్వేర్' టెక్నికల్ గా ఓకే అనిపిస్తుంది. భీమ్స్ సిసిరోలియో మంచి బీటున్న పాటలు అందింద్'లోచాడు. కానీ 'మ్యా 'నువ్వు సిసిరోలియో మం నవ్వుకుంటూ..' తరహా వినసొంపైన పాట లేని లోటు కనిపిస్తుంది. తమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ హుషారుగా సాగింది. శ్యామ్ దత్ ఛాయాగ్రహణం బాగుంది. విజువల్స్ కలర్ ఫుల్ గా సాగాయి. నిర్మాణ విలువలు సినిమాకు తగ్గట్లుగా ఉన్నాయి. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ కళ్యాణ్ శంకర్.. ఫస్ట్ పార్ట్ స్టయిల్లోనే సినిమాను బిందాస్ స్టయిల్లో నడిపించాలని చూశాడు. కొంత వరకు బాగానే నవ్వించగలిగాడు. 'మ్యాడ్'లో కాలేజీ నేపథ్యంలో ఫ్రెష్ సీన్స్ రాసిన అతను.. 'మ్యాడ్ స్క్వేర్'లో మాత్రం ఎన్నోసార్లు చూసిన కన్ఫ్యూజింగ్ క్రైమ్ కామెడీలను ఫాలో అయిపోయాడు. తన కామెడీ పెన్ను ఒక దశ దాటాక మొరాయించేసిన ఫీలింగ్ కలుగుతుంది. చివరగా: మ్యాడ్ స్క్వేర్.. జస్ట్ ఓకే ఫన్ రేటింగ్-2.5/5



# డార్క్ షేడ్‌లో క్యూట్ బ్యూటీ

చిన్నారి పెళ్లి కూతురు సీరియల్‌తో తెలుగు ప్రేక్షకులకు బుల్లి తెర ద్వారా పరిచయం అయ్యి, ఆ తర్వాత ఉయ్యాల జంపాల సినిమాతో వెండి తెరపై అడుగు పెట్టింది. మొదటి సినిమాతో హీరోయిన్‌గా మంచి గుర్తింపు దక్కించుకున్న అవికా గోర్ ఆ తర్వాత పలు సినిమాల్లో నటించి మెప్పించింది. హీరోయిన్‌గా అవికా గోర్ కొన్నాళ్ల పాటు బిజీగా ఉన్నప్పటికీ స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కించుకోవడంలో విఫలం అయ్యింది. అంతే కాకుండా కొన్ని అనవసర ఎంపికల కారణంగా సినిమా ఇండస్ట్రీలో ఈమె క్రేజ్ తగ్గుతూ వచ్చింది. టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో ఈమెకు ఆఫర్లు లభించడమే కష్టం అయింది. / సినమా ఇండస్ట్రీపై ఆసక్తి, ఫ్యాషన్‌తో అవికా గోర్ ప్రయత్నాలు చేస్తూనే వచ్చింది. ముఖ్యంగా తన ఫిజిక్ విషయంలో ఉన్న విమర్శలను



ఆమె పోగొట్టుకునే ప్రయత్నం చేసింది. చాలా మంది హీరోయిన్స్ మాదిరిగానే బరువు తగ్గడం ద్వారా మరోసారి ఇండస్ట్రీలో రీ ఎంట్రీ ఇచ్చే అవకాశం దక్కించుకుంది. రీ ఎంట్రీలోనూ అవికా కు అంతంత మాత్రమే అన్నట్లుగా ఆఫర్లు వచ్చాయి. అందరు హీరోయిన్స్ మాదిరిగానే ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అవికా గోర్ సైతం రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఈ అమ్మడు అందాల ఆరబోత ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేసిన ప్రతి సమయంలోనూ వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా మరోసారి ఈమె షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. డార్క్ షేడ్ ఔట్ ఫిట్ తో పాటు డార్క్ కలర్ లిప్ స్టిక్ కనిపించింది. అవికా క్యూట్ అందాలతో ఆకట్టుకుంది. సాధారణంగా హీరోయిన్స్ స్కిన్ షో చేసిన ఫోటోలకు మంచి డిమాండ్ ఉంటుంది. కానీ ఈ ఫోటోల్లో అవికా పెద్దగా స్కిన్ షో చేయకున్నా అందంగా కనిపించడం ద్వారా ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. ఈమె అందంకు తగ్గట్లు ఇండస్ట్రీ నుంచి ఆఫర్లు రాకపోవడం దారుణం అని, ముందు ముందు అయినా ఈమెకు ఆఫర్లు రావాలని అభిమానులు సోషల్ మీడియా ద్వారా కోరుకుంటున్నారు. 1997 జూన్ 30న జన్మించిన అవికా గోర్ బాలిక వధు సీరియల్‌లో ఆనంది పాత్రలో నటించడం ద్వారా దేశ వ్యాప్తంగా పాపులారిటీని సొంతం చేసుకుంది. ముంబైలోని గుజరాతీ కుటుంబంలో జన్మించిన అవికా ములుండ్ శివారులోని షారన్ స్కూల్‌లో చదువుకుంది. ఈమె ప్రస్తుతం మిలింద్ చాంద్వానీతో ప్రేమలో ఉందని సమాచారం. తెలుగులో ఈమె ఇటీవల



షణ్ముఖ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. ఆ సినిమా నిరాశ పరచడంతో మరో ఆఫర్ కోసం ఈమె ఎదురు చూస్తోంది. తెలుగుతో పాటు హిందీ, కన్నడ భాషల్లోనూ నటించి మెప్పించింది. ముందు ముందు ఈమె మరిన్ని సినిమాలు నటించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# సంగీత్ శోభన్ అల్లరి నరేష్ లా

ఈవీవీ వారసుల్లో అల్లరి నరేష్ కంటే? ఆర్యన్ రాజేష్ పెద్ద స్టార్ అవుతాడనుకున్నారంతా. కానీ అందుకు రివర్స్ లో జరిగింది. రాజేష్ కంటే నరేష్ పెద్ద స్టార్ అయ్యాడు. ప్రధాన పాత్రల్లో కమెడియన్ గా నటించి తనకంటూ ఓ ఇమేజ్ ని క్రియేట్ చేసుకున్నాడు. దీంతో నరేష్ కెరీర్ కొన్నాళ్ల పాటు వెనక్కి తిరిగి చూడ కుండా సాగిపోయింది. నరేష్ కామెడీ రొటీన్ గా మారడంతో? విజయాలు తగ్గాయి. / దీంతో నరేష్ కూడా పాత్రల ఎంపికల తీరు మారింది. కొత్త తరహా పాత్రలవైపు వెళ్లడం మొదలు పెట్టాడు. లక్కీగా అక్కడా కలసొచ్చింది. ఈ క్రమంలో యాక్షన్ కంటెంట్ వైపు కూడా కదులుతున్నాడు. కానీ ఇక్కడ ఇంకా సరైన బ్రేక్ రాలేదు. అలాగని నరేష్ కామెడీ పాత్రలకు చేయనని ప్రకటనా చేయలేదు. అవకాశం వస్తే వాటిలోనూ నటిస్తానంటున్నాడు. కానీ కామెడీలో ట్రెండ్ మారింది. నవతరం నటులు కొత్త తరహా ఫిక్షన్ కామెడీ ట్రై చేయడం వర్కౌట్ అవుతుంది. ఇందులో %-%మ్యాడ్%-% సినిమాతో వెలుగులోకి వచ్చిన సంగీత్ శోభన్ పేరు ఈ మధ్య బాగా వినిపిస్తుంది. ఇటీవలే %-%మ్యాడ్ స్క్వేర్%-% తోనూ మరో హిట్ అందుకున్నాడు. ఇలా వరుస రెండు విజయాలు సంగీత్ ని సోలో హీరోగా ప్రమోట్ చేసాయి. మెగా వారసురాలు నిహారిక సంగీత్ తో ఓ సినిమా కూడా నిర్మిస్తుంది. ఇది గాక కొత్త అవకాశాలు కూడా వస్తున్నాయి. సంగీత్ శోభన్ కామెడీ టైమింగ్ ని బేస్ చేసుకుని రాసుకు న్న కథలే ఇవన్నీ. దీంతో నరేష్ ప్లేస్ ని సంగీత్ శోభన్ రీప్లేస్ చేసినట్లు కనిపిస్తుంది. కొంత కాలం పాటు సంగీత్ కామెడీ ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుంది. అది ఎంతలా అంటే రవితేజ మాస్ కామెడీ, నరేష్ కామెడీ వర్కౌట్ అయినంతగా సక్సెస్ అవ్వడాక్సెస్ అవ్వనికి ఛాన్స్ ఉంది. ఇది తాత్కాలికం మాత్రమే. కామెడీ తాజా ట్రెండ్ మారనంత వరకూ సంగీత్ శోభన్ సినిమాలు చేసుకువచ్చు. సంగీత్ కి సంతోశ్ శోభన్ అనే అన్నయ్య కూడా ఉన్న సంగతి తె లిసిందే. అతడు హీరోనే. ఆరంభంలో సక్సెస్ చూసి తాను పెద్ద స్టార్ అవుతాడ నుకున్నారంతా. కానీ రేసులో వెనుకబడ్డాడు. ప్రస్తుతానికి సంగీత్ శోభన్ హవా కనిపిస్తుంది. ఈ అన్నదమ్ముల కథ కూడా అల్లరి-అర్యన్ స్టోరీల్లా మారుతుందా? అన్న సందేహాలు చాలా మందిలో ఉన్నాయి.



# టచ్ మీ నాట్ ఎలా ఉంది..?



ఆసక్తికరమైన కథ కథనాలు ఉన్న వెబ్ సీరీస్ లకు ప్రేక్షకులు తమ ఆమోద ముద్ర వేస్తారు. అందుకే ప్రతి వారాంతరం థియేటర్ లో సినిమాలు ఎలా రిలీజ్ కామనో ప్రతి వీకెండ్ ఓటీటీల్లో సీరీస్ లు కూడా అంతే కామన్ అయ్యాయి. వీకెండ్ సినీ లవర్స్ ని ఎంటర్టైన్ చేసేలా వెబ్ సీరీస్ లు వస్తున్నాయి. ఈ క్రమంలో లేటెస్ట్ గా తెలుగులో వచ్చిన వెబ్ సీరీస్ టచ్ మీ నాట్. నవదీప్, దీక్షిత్ శెట్టి లీడ్ రోల్ లో నటించిన ఈ సీరీస్ను రమణ తేజ డైరెక్ట్ చేశారు. ఈ సీరీస్ జియో హాట్ స్టార్ ఓటీటీ ఫ్లాట్ ఫాం లో స్ట్రీమింగ్ అవుతుంది. సినిమాలు, సిరీసుల లిస్ట్ ఇదే! ఇంతకీ అసలు ఏంటి ఈ టచ్ మీ నాట్ కథ అంటే.. 2009 లో దీపావళి పండుగ హడావిడి టైం లో మారుతి అపార్టుమెంట్ లో నలుగురు మహిళలు హత్యకు గురవుతారు. ఆ తర్వాత హత్య చేసిన వ్యక్తి గ్యాస్ లీక్ చేసి అక్కడ నుంచి పారిపోతాడు. ఆ ఇన్సిడెంట్ లో రాఘవ (నవదీప్) తల్లిని కోల్పోగ రిషి (దీక్షిత్ శెట్టి) తల్లిదండ్రులకి దూరమవుతాడు. పదేళ్ల తర్వాత రాఘవ ఒక పోలీస్ ఆఫీసర్ అవ్వగా.. రిషిని కూడా అతనే చూసుకుంటాడు. రిషికి గతంలో గాయం వల్ల సైకో మెట్రి పవర్ వస్తుంది. అంటే వస్తువులు, మనుషులను టచ్ చేస్తే వాటి వివరాలు అన్నీ చెప్పగలు గుతాడు. ఈ టైం లోనే రిషికి మేఘ (కోమలి ప్రసాద్) పరిచయం అవుతుంది. ఆమె కూడా మారుతి అపార్టు మెంట్ బాధితురాలే అని తెలు స్తుంది. మరోపక్క రాఘవను అతనితో పనిచేసే దేవిక (సంచిత పూనాచ) ఇష్టపడుతుంది. ఐతే ఒక హాస్పిటల్ లో ఫైర్ యాక్సిడెంట్ వల్ల 20 మంది పేషెంట్స్ చనిపోతారు. దాని వల్ల మరోసారి మారుతి అపార్టుమెంట్ కేసు తెర మీదకు వస్తుంది. ఐతే ఆ కేసుతో దీన్ని పోల్చుతూ రిషి సైకో మెట్రి శక్తితో వివరాలు తెలుసుకోవాలని చూస్తారు. ఆ తర్వాత ఏం జరిగింది అన్నది వెబ్ సీరీస్ కథ. ఈ వెబ్ సీరీస్ కొరియన్ సీరీస్ హీ ఈజ్ సైకో మెట్రిక్ ఆధారంగా తెరకెక్కించారు. ఐతే కథ సైకో మెట్రి మీద డిపెండ్ అవ్వగా దాన్ని పూర్తిస్థాయిలో చూపించలేకపోయారు. కథ బాగున్నా కథనం చాలా ల్యాగ్ అయినట్టుగా అనిపిస్తుంది. ముఖ్యంగా టచ్ మీ నాట్ సీజన్ 2 ఆసక్తి కలిగించేలా ఉండేందుకు మొదటి సీజన్ లో అన్ని అలా పై పైన లాగించినట్టు ఉంది. టచ్ మీ నాట్ మొదటి సీజన్ 6 ఎపిసోడ్స్ తో వచ్చింది. తెలుగుతో పాటు మిగతా 6 భాషల్లో ఈ వెబ్ సీరీస్ రిలీజైంది. సీరీస్ మొదట్లో ఆసక్తికరంగా అనిపించినా ఎపిసోడ్స్ నడుస్తున్నా కొద్దీ బోర్ ఫీలింగ్ వస్తుంది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620